

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్

1

08 పేజీలు | సోమవారం 30 అక్టోబర్ 2023



కొమరం భీం స్ఫూర్తితో
ఉద్యమించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

▸ వివరాలు 2లో..



ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం
- బీఆర్ఎస్ నేతలు

▸ వివరాలు 2లో..

కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి

- ఆశావహుల ఆక్రోశం
- బహిరంగంగా విమర్శలు
- బుజ్జగింపులు షురూ..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రగిలిపోతుంది. పార్టీ టికెట్ ఆశించి రాకపోవడంతో భంగపడ్డ నేతలు పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా ఆరోపణలు చేశారు. వరంగల్ పశ్చిమలో జంగా రాఘవరెడ్డి, పరకాలలో ఇనుగాల వెంకట్రాంరెడ్డి పార్టీ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. తమ అనుచరులతో తమ రాజకీయ భవిష్యత్‌కు సంబంధించి మంతనాలు జరుపుతున్నారు. వీరిని శాంతింపచేయడానికి టిపిసిసి నేతలు రంగప్రవేశం చేయకపోవడంతో ఈ నేతలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థులకు వారి వ్యాఖ్యలు ఇబ్బందికరంగా పరిణమించాయి. 'జంగా' చేసిన



విమర్శలు పార్టీకి నష్టదాయకంగా పరిణమించాయి. నష్టనివారణకు టిపిసిసి రంగంలోకి దిగాల్సి ఉంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి జ్వాలలు ఎగసిపడుతున్నాయి. పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ నేతలు పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీ అభ్యర్థులపై సైతం ఘాటైన విమర్శలు గుప్పించడంతో అటు పార్టీ అభ్యర్థులు, పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి బహిర్గతమైంది. ఇప్పటికే వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో భంగపడ్డ ఆశావహులు తీవ్ర విమర్శలు గుప్పించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్‌నాశించిన డిసిసిబి మాజీ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి టిపిసిసి నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అసమర్థుడు, బ్రోకర్ అని వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన నన్ను కాదని అసమర్థుడికి పార్టీ టికెట్ ఇచ్చారని ఆరోపించారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా, డిసిసిబి ఛైర్మన్‌గా పనిచేశానని, గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసి, పార్టీ ఉనికిని చాటానని చెప్పుకొచ్చారు. నా అనుచరులతో చర్చించి రాజకీయ భవిష్యత్‌కు నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ నుండి పోటీ చేయాలనేది నిర్ణయించుకుంటానని, 5 నియోజకవర్గాల్లో నా అభ్యర్థులుంటారని స్పష్టం చేశారు. ఇదిలావుంటే పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ

▸ మిగతా 2లో...



అసెంబ్లీ ఎన్నికలకు
సర్వం సిద్ధం...

- భూపాలపల్లి నియోజకవర్గంలో 317 పోలింగ్ కేంద్రాలు 2,68,023 మంది ఓటర్లు
- నియోజకవర్గంలో రెండు చెకోపోస్టుల ఏర్పాటు
- ఎంసీసీ, వీసీటీ, ఎస్ఎస్, ఎఫ్ఎస్ టీమ్ ఏర్పాటు
- ప్రత్యేకంగా మహిళా, దివ్యాంగులు,యూత్ పోలింగ్ కేంద్రాలు

▸ వివరాలు 2లో..



ఆఫీసర్ క్లబ్ అభివృద్ధికి కృషి

- చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-మనుమకొండ/ఎన్జీవోస్ కాలనీ

ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుబేదారిలోని ఆఫీసర్స్ క్లబ్‌ను ఆయన ఆదివారం సందర్శించారు. కరాగా వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు దాస్యంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ దొంతి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ... క్లబ్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానన,ఇ క్లబ్ లోని సభ్యులు చాలా మంది తనకు అత్యంత ఆప్తులు అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మీ మద్దతుతో పాటు మీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు మద్దతుతో బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి పాపిరెడ్డి, కేశవరావు, చల్ల శ్రీనివాసరెడ్డి, నల్ల రాజిరెడ్డి, సిహెచ్ రాజి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజకుమార్ అగర్వాల్, క్రెడై ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జనార్ధన్, మనోహర్ రావు, ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే నాగజ్యోతి గెలవాలి

- ఎమ్మెల్సీ, ములుగు జిల్లా ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలు తప్పనిసరిగా నాగజ్యోతిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ ఎన్నికల ములుగు జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ కార్యకర్తల సమావేశంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సీఎంగా హ్యాట్రిక్ విజయాన్ని నమోదుచేసేందుకు కేసీఆర్ చేరువలో ఉన్నారన్నారు. ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన కేసీఆర్‌కు ప్రతిఫలంగా దక్షిణాది నుంచి హ్యాట్రిక్ సాధించిన తొలి సీఎంగా నిలిపి చిరుకానుకగా ఇవ్వలేమా ఇది ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్ర సాధన ఒక్కటే తెలంగాణ కష్టాలకు పరిష్కారమని నమ్మి ప్రజలను ఒప్పించి, ఉద్యమంలో భాగస్వాములను సీఎం కేసీ చేసి తెలంగాణ రాష్ట్రం సాధించాడని అన్నారు. తెలంగాణకు అదిచేస్తాం.. ఇది చేస్తాం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని అన్నారు. ములుగు అభివృద్ధి చెందాలంటే బడే నాగజ్యోతి గెలవాలి అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



మాట్లాడుతూ ప్రతి పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ వచ్చేది లేదు- సచ్చేది లేదని, తెలంగాణలో ఎలక్షన్లు రాగానే ప్రతీ పక్ష పార్టీల నాయకులు టూరిస్ట్ లుగా వచ్చి మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు అడుగుతారన్నారు. ప్రతి పక్షాల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సంబరావు, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి జెడ్పిటిసి తుమ్మల హరిబాబు రైతు సంఘం సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, పృథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల సమన్వయ సమితి సభ్యులు బుర్ర సురేందర్ గౌడ్ చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య గారు, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్, ఎంపీటీసీ రామచందర్ , డాక్టర్ హేమాద్రి, తదితరులు పాల్గొన్నారు.

c m y k

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం అక్టోబర్ 30, 2023 www.navatelangana.com



కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ - ములుగు

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాదులో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య,మాజీ మండల అధ్యక్షులు కురెళ్ళి రామాచారి,సహకార సంఘం చైర్మన్ కసార్ల కుమారస్వామి, జీవ వైవిధ్య జిల్లా డైరెక్టర్ రెడ్డి శంకర్, బామండ్ల పల్లి అనిల్ లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమెనని అందరూ కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని, ములుగులో సీతక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ వాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మీల్కురి ఐలయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, వంచ రిషికేష్ రెడ్డి, రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



హేమాచలంలో అడిషనల్ కలెక్టర్ పూజలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల నరసింహ స్వామి క్షేత్రంలో ములుగు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దంపతులు వారి బంధు సమూహంతో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఆలయానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ కుటుంబానికి ఆలయ అర్చకులు సంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. గర్భ గుడిలో ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వరచంద్, పవన్ కుమారాచార్యులు, మంగపేట ఆర్ఐ కుమారస్వామి పాల్గొన్నారు.

పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం వారికీ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తోలేం వెంకటేష్, మాజీ సర్పంచ్ పోచయ్య, యువ నాయకులు విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి

టికెట్‌నాశించిన ఇనుగాల వెంక ట్రాంరెడ్డి పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆగ్రహంతో వున్నారు. 2018లో కొండా సురేఖ నియోజకవ ర్గాన్ని వదిలివెళితే నాటి నుండి నియోజకవ ర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నన్ను కాదని, పార్టీలో చేరిన వెంటనే రేవూరి ప్రకా శ్‌రెడ్డికి టికెట్ ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నా అనుచరులందరూ తీవ్ర ఆగ్రహంతో వున్నారని, ఏం చేయాలో నిర్ణయించుకుంటానని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పార్టీ టికెట్‌నాశించిన ముస్లిం మైనార్టీ నేతలు కూడా తీవ్ర అసంతృప్తితో వున్నారు. గతంలో ముస్లింలను పరుష పదజాలంతో దూషించిన కొండా సురేఖకు పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 'కొండా'ను వ్యతిరేకిస్తున్న నేతలంతా రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఏం చేయాలనే విషయంలో చర్చలు జరిపినట్లు తెలిసింది. వర్ధన్నపేట నియోజకవర్గంలో వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అభిప్రాయానికి భిన్నంగా కె.ఆర్. నాగరాజును పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఆమె అసంతృప్తితో వున్నారు. నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నమిండ్ల శ్రీనివాస్ చాలా ఏండ్లుగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసినా, పార్టీ టికెట్ ఇవ్వకపోవడం పట్ల వారు మనస్తాపంతో వున్నారు.

రాజీ కుదర్చాల్సిందే..

కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ నేతలతో టిపిసిసి నాయకత్వం సత్వరమే చర్చలు జరిపి రాజీ కుదర్చకపోతే తీవ్ర నష్టం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే పరకాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డిని పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి కలిశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 'జంగా'తో టిపిసిసి నేతలు మంతనాలు జరిపి ఆయన రాజకీయ భవిష్యత్‌కు హామినిచ్చి పార్టీ గెలుపుకు సహకారాన్ని కోరాల్సి వుంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో నమిండ్ల శ్రీనివాస్‌తోను చర్చలు జరపాల్సి వుంది. 'నమిండ్ల'తో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫోన్‌లో సంభాషించినట్లు సమాచారం. ఏదేమైనా అసంతృప్తిని చల్లార్చి నేతలంతా ఐక్యంగా ప్రచారానికి తిరిగేలా టిపిసిసి నాయకత్వం సత్వరమే పావులు కదపాల్సి వుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం...

భూపాలపల్లి నియోజకవర్గంలో

- 317 పోలింగ్ కేంద్రాలు
- 2,68,023 మంది ఓటర్లు
- రెండు చెకోపోస్టుల ఏర్పాటు
- ఎంసీసీ, వీసీటీ, ఎస్ఎస్, ఎఫ్ఎస్ టీమ్ ఏర్పాటు
- ప్రత్యేకంగా మహిళా, దివ్యాంగులు, యూత్ పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్ని కల నిర్వహణకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తు న్నారు. జిల్లా ఎన్నికల అధికారి భవేశిమిశ్రా ఆదేశా లతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. భూపాలపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లతో ఇప్పటికే జిల్లా ఎన్ని కల అధికారి పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం రిటర్నింగ్ ఆఫీసర్లు తమ పరిధిలో ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎంసీసీ వీడియో సర్వేలెన్స్, స్టాటిక్ సర్వేలెన్స్ టీంలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు, పోస్టల్ బ్యాలెట్లు, ఎన్నికల సామగ్రి సేకరణపై రిటర్నింగ్ ఆఫీసర్లు దష్టి పెట్టారు. ఈవీఎంలను భద్రపరిచేందుకు అవసరమైన స్ట్రాంగ్ రూంలను గుర్తిస్తున్నారు. భూపాలపల్లి నియోజకవ ర్గంలోని ఏడు మండలాల్లో 317 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,68,028 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మహిళా, దివ్యాంగులు, యువత కోసం ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దివ్యాంగులు, 87 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దే రహస్య ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో అక్రమంగా మద్యం, డబ్బు సరఫరాను అరికట్టేందుకు నియోజకవర్గంలో రెండు చెకోపోస్టులు ఏర్పాటు చేశారు. భూపాలపల్లినియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు వసతుల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, తాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్లు తదితర సౌకర్యాలు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలసిబ్బంది, పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ అధికారుల బృందం పోలింగ్ కేంద్రాల్లో సర్వే నిర్వహించి నివేది కను జిల్లా ఎన్నికల అధికారికి ఇవ్వనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు కలెక్టర్ నిధులు మంజూరు చేయనున్నారు.

భూపాలపల్లి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రం నంబర్ 27(పవిత్ర కళాశాల భూపాలపల్లి), 148 (గణపురం హైస్కూల్), 166 (చిట్యాల హైస్కూల్), 192 (మొగుళ్లపల్లి హైస్కూల్), 223 (రేగొండ హైస్కూల్) పోలింగ్ కేంద్రాలను మహిళలకు కేటాయించారు. అలాగే భూపాలపల్లిలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 38 (మైన్స్ రెస్క్యూ రూం)ను దివ్యాంగులకు కేటాయించారు. అలాగే పోలింగ్ స్టేషన్ నంబర్ 30 (మైన్స్ రెస్క్యూం రూం, భూపాలపల్లి), 110 (జడల్పేట ఎంపీఎస్), 141 (గణపురం హైస్కూల్), 195 (మొగుళ్లపల్లి హైస్కూల్), 225 (రేగొండ హైస్కూల్) పోలింగ్ స్టేష న్లను మోడల్ పోలింగ్ స్టేషన్లుగా ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా భూపాలపల్లిలోని 48వ పోలింగ్ స్టేషన్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల)ను యూత్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు.

ఎన్నికలకు ప్రత్యేక అధికారుల బృందం

భూపాలపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యే కంగా ఎంసీసీ, వీసీటీ, ఎస్ఎస్, ఎఫ్ఎస్ టీంలను ఏర్పాటు చేశారు. శాయంపేట, రేగొండ, గోరికొత్తప ల్లికి ఒకటి, భూపాలపల్లి, గణపురానికి ఒకటి, మొగు ళ్లపల్లి, చిట్యాల, టేకుమట్లకు ఒకటి చొప్పున మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఒక ముగ్గురు సభ్యులు పనిచేస్తారు. వీరు 24 గంటలు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వర్తిస్తారు. అలాగే మూడు వీడియో సర్వేలెన్స్ టీంలు ఎనిమిది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) టీంలను, మూడు స్టాటిక్ సర్వేలెన్స్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీంలు మూడు షిఫ్టుల్లో 24 గంటలు విధుల్లో ఉంటా యి. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి, రేగొండలో ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

దివ్యాంగులకు ,వృద్ధులకు ఇంటి వద్దే ఓటు

దివ్యాంగులు, 80 ఏళ్లు దాటిన వారు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. ఎన్నికల కమిషన్ తొలిసారిగా దివ్యాంగులు, 80ఏళ్లు దాటిన వారు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసే అవకా శాన్ని కల్పించారు. జిల్లాలో 80 ఏళ్లు దాటిన ఓటర్లు 7 మంది ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 6,861 మంది ఉన్నారు. ఎన్నికలకు ఒక రోజు ముందు వీరు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో రహస్య ఓటు వేయొచ్చు. ఇలా ఓటు వేయాలనుకునే దివ్యాంగులు, 80 ఏళ్లు దాటిన వారు ముందస్తుగానే బీఎల్వోలకు ఫాం- 12 పత్రాలను అందజేయాల్సి ఉంటుంది. రిట ర్నింగ్ ఆఫీసర్ అనుమతించాక దివ్యాంగులు, 80 ఏళ్లు దాటిన వారు ఇంటి వద్దే రహస్య ఓటింగ్ పద్ధ తిలో బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకోవచ్చు.

కొమరం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవనంలో జరిగిన కొమరం భీమ్ వర్ధంతి సభకు కుంజం బుధరాం అధ్యక్షత వహించగా... ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్‌తో కలిసి బందు సాయిలు హాజరై కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బందు సాయిలు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ... జల్, జంగిల్, జమీన్ నినాదంతో స్వయంపాలన కావాలని, గోండు కొలం యువకులను సమీక రించి చైతన్యపరిచారని అన్నారు. మా ఊరిలో మా రాజ్యం అని ప్రకటించి గొప్ప పోరాటం చేసి అసువులు బాసిన వీరుడు కొమరం భీమ్ అన్నారు. ఆయన పోరాటం భారతదేశంలో ఆదివాసి తెగలకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. కానీ, పాలక పార్టీలు ఆదివాసి హక్కులను కాల రాస్తున్నాయని అన్నారు. కొట్లాడి సాధించు కున్న అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు, కేంద్ర బీజేపీ సర్కారు జాతీయ నూతన అటవీ చట్టం తీసుకువచ్చి ఆదివాసులను అడవి నుండి గెంటి వేయాలని చూస్తుందని అన్నారు, ఈ చట్టం అమలు అయితే ప్రభుత్వ రంగంలో ఉన్న గనులను ప్రైవేటు పరం చేయడానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల పేరుతో ప్రభుత్వ రంగ కంపెనీలను, మైన్లను, భూములను కారు చౌకగా కార్పొరేట్లకు అప్పజెప్పడానికి, తలోగ్గే బీజేపీ సర్కారు ఇలాంటి చట్టాలను తీసుకొస్తుందని విమర్శించారు. వెంటనే ఇలాంటి చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయక పోడ్ ఉప తెగను,తెగగా గుర్తించి ఎస్టీ జాబితాలో ప్రత్యేక నెంబర్‌ని కేటాయించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగానే నాలుగైదు దశాబ్దాల కాలం నుండి తలదాచుకోవడానికి వచ్చిన గుత్తి కోయలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐటీడీఏ, డిటిడిఓ ఆఫీసును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను పాలకులని డిమాండ్ చేశారు భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాపాడుకోవడానికి కొత్త హక్కులను సాధించుకోవడానికి కొమరం భీం స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు తోట రమేష్, విద్యార్థి సంఘం నాయకులు కాపుల విజయ్, జ్ఞానేశ్వరి, చందన, గూడెల్లి శ్రీకాంత్, ఆదివాసులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం : బీఆర్ఎస్

నవతెలంగాణ- మంగపేట

ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించి ఆశీర్వదిస్తే అభివద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని కమలాపురం గ్రామం అర్పిహెచ్ కాలనిలో వడ్డెర సంగం అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఆధ్వర్యంలో వడ్డెర సంఘం ఆత్మీయ సభ జరిగింది. ఈ సందర్భంగా వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుర్క వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముప్పై లక్షల జనాభా ఉన్న తమను ఏ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిపోయామన్నారు. తమకోసం వడ్డెర కమిషన్ ఏర్పాటు చేసి రెండు వేల కోట్ల రూపాయలు కేటాయించి సబ్సిడీపై పనిముట్లు ఇప్పించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. పూర్వం తమకు ఇసుక క్వారీల్లో, రాతి క్వారీల్లో ఉన్న హక్కును పునరుద్ధరించి ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ బాబు, నాగ జ్యోతి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే పరమావధిగా కల్యాణ లక్ష్మీ, ఆసరా పథకం, గహలక్ష్మీ, దళిత బంధు, రైతు భీమా, రైతు బంధు వంటి గొప్ప పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. రాబోయే ఎన్నికల్లో నాగ జ్యోతిని గెలిపించుకుంటే ములుగు జిల్లా సమగ్రంగా అభివద్ధి చెందుతుందన్నారు. వడ్డెరల కష్టం ప్రభుత్వానికి తెలియజేసి వారు కోరిన విధంగా వారి సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ... ములుగు నియోజకవర్గంలో నాగజ్యోతిని గెలిపించుకుంటామని వారి పూర్తి మద్దతును బిఆర్ఎస్ కు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుడుముల లక్ష్మీ నారాయణ, కాకులమర్రి ప్రదీప్ రావు, అజ్మీరా ధరమ్ సింగ్, పచ్చ శేషగిరిరావు, చిట్టిమల్ల సమ్మయ్య,తుక్కని శ్రీనివాస్, గుడివాడ శ్రీహరి, రవీందర్, వడ్డెర సంఘం నాయకులు వెంకన్న, ఉప్పలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
3
సోమవారం
అక్టోబర్ 30, 2023

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కె.ఆర్ నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు.అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేయాలని కోరారు. కన్నె రవీందర్, ఎండి యాకుబ్ పాషా, నరేష్, చుట్టుకొండ దేవేందర్, కందికొండ రాజు, రాస్కూరి రాకేష్, హరీష్, జుట్టు కొండ కుమారస్వామి, కందికొండ రాజకుమార్ లు నూతనంగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాల్య రాజు, బూత్ కన్వీనర్ జుట్టుకొండ రమేష్, రెండవ బూత్ కన్వీనర్ పంతంగి వెంకన్న, గ్రామ ఉపాధ్యక్షులు మొలెందాస్ నరసయ్య, వార్డు మెంబర్ చుట్టుకొండ అనిల్, చుట్టుకొండ రాజు, సీనియర్ నాయకులు చుట్టుకొండ రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి కట్ల శ్రీనివాస్, కట్టే రాజు, గ్రామ ఆదర్శ రైతు ఎర్రం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీజేపీల ఓటమే సీపీఐ లక్ష్యం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు



నవతెలంగాణ-మట్టెవాడ

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీల ఓటమే లక్ష్యంగా పని చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం వరంగల్ శివనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో పార్టీ జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. పరికిరాల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నియంతృత్వ పాలన సాగించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పాలవలసిన అవసరం ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్, బీజేపీ లకు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని, ఈ ప్రజా వ్యతిరేక పార్టీలను ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ గత ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం అయిందని, ఎన్నికల ముందర హడావుడిగా పథకాలు ప్రవేశ పెట్టి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించిందని అన్నారు.ఎన్నికల ముందర అమలు చేయలేని హామీలతో ముందుకు వస్తున్న బీఆర్ఎస్, బీజేపీల వైఖరిని ప్రజలు ఎడగట్టాలన్నారు. ఆ రెండు పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆ పార్టీ లకు ఎనికలలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు అక్కపెల్లి రమేష్,బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, గుంపెల్లి మునీశ్వరుడు, తోట చంద్రకళ, గుండె బద్రి, కె. చెన్నకేశవులు, దామెర క్రిష్ణ, టి. రోహిలా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై ప్రజలు ఆలోచించేలా ఇంటింటా ప్రచారం చేయండి

అందుబాటులో ఉండేది తాను మాత్రమే.. ప్రజలకు అండగా ఉండేది బీఆర్ఎస్సే

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట





నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పట్ల ప్రజలు ఆలోచించేలా ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సర్వాపురం గ్రామంలో 4,5,6,16 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఐదేండ్ల కాలంలో నర్సంపేట చరిత్రలో నిలిచిపోయేలా అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లానన్నారు. ఒక నాడు ఒక్క పంటకు సాగు నీరందడమే గగనమైన పరిస్థితులు ఉండేవని నేడ సాగు నీటి ప్రాజెక్టులతో ప్రతి ఎకరా రెండు పంటలు పండించుకొనేలా నీటి సౌలభ్యం కల్పించామన్నారు. ప్రతి ఊరూ ధాన్యాగారంగా మారిందని పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు మద్దతు ధర అందించి అండగా నిలిచిందని తెలిపారు. ఒక వైపు వ్యవసాయాభివృద్ధితో పాటు విద్య వైద్య రంగాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గురుకులాల ఏర్పాటుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నైణ్యమైన విద్య అందిస్తూ మెరుగైన వసతి సౌకర్యం కల్పించామన్నారు. అందుబాటులోనే ఉన్నత విద్యా అవకాశాలతో పేద విద్యార్థులు ఉపాధి, ఉద్యోగ రంగాలను అందిపుచ్చుకొని జీవితంలో స్థిరపడడానికి పునాదులు వేశామన్నారు. జిల్లా ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకొందని, మంజూరైన వైద్య కళాశాలతో నర్సంపేట నూతన శకంలో అడుకు పెట్టబోతుందన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు పరిమితమైన వైద్యం నర్సంపేటలోనే అందబోతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలే కాకుండా నర్సంపేట ప్రాంత రైతుకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు 50 శాతం అందిస్తున్నామని, పంట నష్టపోయిన 52 వేల రైతులకు ఎకరాకు 10 వేల చొప్పున పరిహారం అందజేసి కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దళితులకు పాడిగేదెల ప్రత్యేక పైలెట్ అమలు అమలు చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఇంటింటా పథకాలు దరిచేరాయన్నారు. ఎమ్మెల్యేగా క్యాంప్ కార్యాలయంలోనే ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించానన్నారు. కిందటి ఎన్నికల్లో తనకు అధిక మెజార్టీ ఇచ్చిన సర్వాపురం ప్రజల రుణం తీర్చుకొనేందుకు జిల్లా ఆసుపత్రిని నిర్మించామన్నారు. భవిష్యత్ లో ఈ ప్రాంతంలోనే అనేక అవకాశాలను కల్పిస్తామని హామీనిచ్చారు. మిగతా పార్టీకు చెందిన వారు నిలబడలేరని, కష్టాల్లో ఉన్న ప్రజలను ఏనాడు ఆదుకున్నది లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు ప్రజలకు వివరించి ఆలోచింపజేయాలని సూచించారు. తిరిగి అత్యధిక మెజార్టీ ఇచ్చేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, 4 వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, 16 వార్డు కౌన్సిలర్ వేల్పుగొండ పద్మరాజు, 6వ వార్డు కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవి, క్లస్టర్ ఇన్చార్జిలు గుంటి కిషన్, నాయకులు మండల శ్రీనివాస్, సాలయ్య, సదానందం, గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని బానోజీపేట గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఓట్ల కోసం కొన్ని పార్టీలు చిల్ల వేశాలు వేస్తున్నాయని విమర్శించారు. సంక్షేమ పథకాలను ఆపేందుకు కేసులు నమోదు చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలన్నారు. శివారు గ్రామాలను, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేశామని, ప్రజల మౌళిక వసతులు తీరుస్తూ సమగ్రాభివృద్ధికి కృషి చేశామన్నారు. రైతు వేదికలను నిర్మించామని, ధాన్యం నిల్వ చేసుకొనేందుకు లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మాంచామని చెప్పారు. పల్లె దవాఖాలను ఏర్పాటు చేసి వైద్యారోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఓట్ల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. నాలుగేండ్లు ప్రజలకు దూరంగా ఉండి ఓట్ల కోసం హామీలు ఇస్తున్న వారికి తగిన శాస్తి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనా రాయణ, నాయకులు మోతె పద్మనాభరెడ్డి, కట్ల సుదర్శన్ రెడ్డి, కొడారి రవి, మచ్చిక నర్సయ్య మేగ్యానాయక్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరికలు..

నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, చెన్నారావుపేట మండలం గొల్లభామ తండా, తోపన గడ్డ తండాకు చెందిన 55 మంది బీఆర్ఎస్లో చేరినట్లు. బీఆర్ఎస్లో ప్రకటించారు. ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివిధ పార్టీలకు చెందిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్లో చేరికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు వల్లకొండ హరి కుమార్ ఆధ్వర్యంలో చింత హరిజనవాడకు చెందిన పలువురు ఆదివారం తూర్పు ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో టిఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే నరేందర్ కం డువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్ల సంఘం నాయకుడు చింత (బండి) కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా ఎంతో మంది దళితులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు కార్యక్రమంలో బస్కే రాజు, చింత శంకర్, చిన్ను, రాజ్ కుమార్, సంతోష్, సాంబరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు స్వామీ తండా కి చెందిన పలువురు కేసీఆర్ మ్యానిఫెస్టో 2023 కి ఆకర్షితులై ఆదివారం హన్మకొండ లోని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని కడుపులో పెట్టుకొని చూసు కుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించేది కెసిఆర్ ప్రభుత్వ ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో బానోత్ బావు సింగ్, పూల సింగ్, బిచ్చ్యా,వెంకన్న, రవి, సోమ్లా, లకుపతి మరియు భాస్కర్ తదితరులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ స్వామీ రాయుడు,సర్పంచ్ జిల్లా నాయకులు సంపత్ రెడ్డి, మాజి ఎంపిటిసి వసంత్,వీరన్న, రాజ్ నాయక్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

వారంటీలేని ఆరు గ్యారంటీలు మనకు వద్దు: ఎమ్మెల్యే ఆరూరి

బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వారంటీ లేని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు మనకు వద్దని కెసిఆర్ సంక్షేమ పథకాలే ముద్దని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ సాయి గణేష్ కాలనీకి చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 200 మంది ఆదివారం ఎమ్మెల్యే ఆరూరి సమ క్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడు కుంటామన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి గడపకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు బంధు జిల్లా అధ్యక్షురాలు ఎల్లవుల లలితా యాదవ్, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహ, జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్, గండ్రాతి భాస్కర్, దుబ్బ శీను, రాం మ్మూర్తి, మహిళా అధ్యక్షురాలు మాధవి, యాని వర్సిటీ నాయకులు మోటె చిరంజీవి, గోపాల్, రంగరాజు విజయ, పసలాది మల్లయ్య, జంగం రాజు, ఈర్ల రాజేందర్, శంకర్, అప్జల్, బబ్లు, స్టాలిన్, సమ్మక్క తది తరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ఎన్నికల సంఘం సమావేశం, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ కోరారు.

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్ ఎన్నిక

నవతెలంగాణ- చెన్నారావుపేట

మండల పరిధిలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన బొంత సురేష్ ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు నర్సం పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని శనివారం అంద జేశారు. పార్టీలో ఒక క్రియాశీల కార్య కర్తగా తాను చేసిన సేవలను గుర్తించిన దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తనను మండల ప్రధాన కార్యదర్శిగా నియ మించి తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకత్వానికి కార్యకర్తలకు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు

ఆరూరి గెలుపు కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూ రి వెంటే వుంటా మంటూ ఆయన గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మండలం లోని గోరు గుట్టతండా గ్రామ పంచాయతీ పరిధి లోని నాయకులందరూ ఆదివారం అరూరి రమేష్ నివాసం లో కలిసి ప్రతిన బూని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, బానోతు మంజుల, రవికుమార్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నెహ్రూ నాయక్, సోమ్లా నాయక్, సుమన్ నాయక్, దేవేందర్, మోహన్ నాయక్,రవి మరియు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం
అక్టోబర్ 30, 2023

వినయన్న గెలుపునకు కృషి చేద్దాం: కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

నవతెలంగాణ-హన్మకొండ



వినయన్న గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. అభిరామ్ గార్డెన్ లో 31 వ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన డివిజన్ ఇంచార్జ్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో ను తీసుకెళ్లాలని సూచించారు. కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల లబ్దిదారులను కలవాలని తెలిపారు. పార్టీ నాయకులు అందరు సమన్వయంతో కలిసి వినయన్న ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అదే సమయంలో ప్రతీ పక్ష పార్టీల కుట్రలను బలంగా తిప్పికొట్టాలని సూచించారు. 9 ఏండ్ల కాలంలో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటరులకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఈగ మల్లేశం, మాజీ కార్పొరేటర్, ఇంచార్జ్ జోరిక రమేష్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివ శంకర్, డివిజన్ అధ్యక్షులు వెంకన్న, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



నవతెలంగాణ-హన్మకొండ

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శనివారం హనుమకొండ ఏకాశిల పార్క్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అంగన్వాడి టీచర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరై ఓటర్ ప్రతిజ్ఞ చేపించి, పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం 18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవవచ్చునని తెలంగాణ రాష్ట్రం లో రాబోయే 8నెలల్లో 4సార్లు ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం వస్తుందనీ ఓటు వేయడాన్ని ఒక బాధ్యత గా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలు మీ ఇంటికి కేవలం 2కిలోమీటర్ల దూరంలోనే ఉంటాయనీ వికలంగులు, వద్దులు ఓటు వేసేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందనీ అన్నారు. గత ఎన్నికలలో మన జిల్లా వ్యాప్తంగా 59 శాతం శాతం పోలింగ్ నమోదయిందనీ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పోలింగ్ 100 శాతాన్ని పెంచేందుకు ఈ రోజు ఓటర్ అవగాహన ర్యాలీ జరిగిందని ట్రైనీ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి. భద్రు నాయక్, ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, మెప్మా డీ.ఎం.సీ. రజిత రాణీ, మెప్మా ఏ.డి.ఎం.సి. వెంకట్ రెడ్డి, సి.ఒలు శ్రీనివాస్ , నాగరాజు, రమేష్, శ్రీలత, స్వాతి ,సునీల్ మరియు అర్.పి పలు, పలు మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్లు, అయాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం పుష్కలంగా అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి యువకుడు అర్షం విక్రమ్ స్థానిక సర్పంచ్ అర్షం బలరాం ఆధ్వర్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండ లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించామని వాటికి ఆకర్షితులు అవుతున్న ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు మానగాని సాంబమూర్తి, సీనియర్ నాయకులు ఓదెల రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు: ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై యువకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య అన్నారు. భూపాల్ పల్లి జయశంకర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం శాయంపేట గ్రామానికి చెందిన యువకులు చేల్పూరి బంటి, కందికొండ వికాస్, సమీర్, సాయి, మనికేష్, అరుణ్, శివ, విగ్నేష్, శేఖర్, విరాట్ తో



పాటు 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పి ఎ సి ఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు రాజేందర్, శంకరాచారి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

అండగా ఉంటా ఆశీర్వదించండి.. పని చేసిన ప్రభుత్వానికే మద్దతుగా నిలవండి: చీఫ్ విప్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అండగా ఉంటా ఆశీర్వదించండని, పని చేసిన ప్రభుత్వ వానికే మద్దతుగా నిలవండని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ శాసనసభ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ అన్నారు. ఆదివారం 59,51 వ డివిజన్ల లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీలో ఒకడినని అన్నీ వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పశ్చిమ నియోజకవర్గన్ని రాష్ట్రంలో అగ్ర స్థానంలో నిలిపానని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, రానున్న రోజుల్లో వారి అభ్యున్నతికి పాటుపడుతానని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు దాదాపు 5 వేల కోట్లు 10 ఏండ్ల కాలంలో ఖర్చు చేశామని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని అభ్యర్థించారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, 51వ డివిజన్ కార్పొరేటర్ రంజిత్ రావ్, 59 వ డివిజన్ అధ్యక్షులు సుహాస్, 51 డివిజన్ అధ్యక్షులు రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాలుగు సార్లు ఎమ్మెల్యే అయి ఉండి వినయ్ భాస్కర్ ప్రజలకు చేసింది ఏమి లేదు

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా.. బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయిని

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా/కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరపున నేడు కాజిపేట చౌరస్తా నుండి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలి నిర్వహించారు. అశేష జన వాహినీతో ర్యాలి కొనసాగింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ప్రజలు బైక్ ర్యాలిలో పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి. శోభా రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎం.పి సిరిసిల్ల రాజయ్యలు పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే మొట్ట మొదటగా అర్హులైన లబ్దిదారులకు, జర్నలిస్ట్ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం .గత తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకపోయిందిదన్నారు.



శాంక్షన్ అయిన నిధులు వినియోగించుకోలేనిం అసమర్థ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు.2018 నుంచి కొత్తగా రేషన్ కార్డులను, ఆసరా ఫించన్లను, బిఆర్ఎస్ ప్రభుత్వం మం జూరు చేయలేదన్నారు. సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళ్ళు దాటినా వారికీ కొత్త పెన్షన్లు ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు.ఎస్,సి, బి.సి. మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ సుస్థిర పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీ . అందుకే ఈ సారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల



శ్రీమాన్, ఎం.పి ఆనంద్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్ పులి రాజు , నేషనల్ ఎస్.సి డిపార్టుమెంటు కో-ఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, కూర వెంకట్, మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టు మెంటు చైర్మన్ డాక్టర్ పిరామకష్ణ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, గుంటి స్వప్న, పల్ల కొండ సతీష్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, బుద్ధ జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు: ఎఐ సిసి కార్యదర్శి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుం టున్నారని ఎఐసిసి కార్య దర్శి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సత్యసాయి గార్డెన్ లో, కాంగ్రెస్ పార్టీ బూత్ సాయి సమావేశం జరిగింది. దానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్, ఏఐ సి సి నెంబర్ గోపి స్వామి పలనిలు మాటా డుతూ కెసిఆర్ ప్రభుత్వం పై ప్రజలు విసుగుచేంది ఉన్నారన్నారు. సబండవర్ణాలు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని, ఈఅవకాశాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సద్విని చేసుకోవాలని సూచించారు. 33 రోజుల కష్టపడండి ఐదు సంవత్సరాలపాటు మన ప్రభుత్వం ఉంటుంది, ప్రజలకు మేలు జరుగుతుందని హితవు పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడే పార్లమెంటులో, ఇటు నియోజకవర్గంలో అందు బాటులో ఉంటూ, సమస్యలపై పోరాడాన ని గుర్తు చేశారు. తనపై నమ్మకం ఉంచి గెలిపిస్తే హుస్నాబాద్ లో అందుబాటులో ఉంటూ, ప్రతి కార్యకర్తకు చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్త సైనికుని వలె 33 రోజులు తనకోసం కష్టపడితే ఐదు సంవత్సరాల పాటు అహర్నిశలు వారికోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు.

ఈకార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకి నే సంతాజి,ఏఐసీసీ మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, గూడెల్లి నవీన్ కుమార్, యూత్ మండల యూత్ అధ్యక్షులు ఇంగే శ్రీకాంత్, మహిళా నాయకురాలు సుష్మ, సర్పంచ్ రవీందర్ రెడ్డి ,దాట్ల రాము, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాలయాపన చేస్తూ, పూర్తిగా విఫలం చెందిందని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు తూర్పాటి రాజయ్య, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి మారేపల్లి ప్రకాష్, మైలారం మాజీ ఉప సర్పంచ్ ఏనుగుల అశోక్, వార్డ్ సభ్యులు నూనె ప్రకాష్ తో పాటు 150 మంది ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా సత్యనారాయణ రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జి ఎస్ ఆర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకుల పోలేపెల్లి శ్రీనివాసరెడ్డి, చల్లా చక్రపాణి, దుబాసి కష్ణమూర్తి, మారపల్లి రవీందర్, చింతల రవిపాల్ పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
5
సోమవారం
అక్టోబర్ 30, 2023

రేవంత్ రెడ్డి కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని

నవతెలంగాణ- తొర్రూరు/తొర్రూర్‌రూరల్



పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి ఆదివారం పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.తన పై నమ్మకముంచి తనకు టికెట్ కేటాయించినందుకు అభినందనలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచి వస్తామని భరోసా ఇచ్చారు.పార్టీ కోసం, పాలకుర్తి ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ని కలిసిన వారిలో అను మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ పోరాడితేనే ఇనుగుర్తి మండలం ఏర్పాటు...

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ -ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలం ప్రకటించకుండా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు జేఏసీ, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు చేయాలని ఇనుగుర్తి మండల కేంద్రంలో నిరాహార దీక్షలు, రాస్తా రోకలు చేపట్టి ప్రభుత్వానికి సెగను తగిలించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటంతోనే ఇనుగుర్తి మండల కేంద్రంగా ఏర్పాటు అయిందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్. మురళి నాయక్ బీ-ఫాం తీసుకొని మొదటిసారి మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఇనుగుర్తి మండల చుట్టూ ప్రక్కల గ్రామాల, తండాల ప్రజలు సుమారు 400 మంది స్వచ్ఛందంగా కాంగ్రెస్ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు సతీష్, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులతో పుష్ప వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కురెళ్ళి సతీష్ మురళి నాయక్ దంపతులకు, డిసిసి జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ ఇనుగుర్తి మండలం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి అవుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్, జిల్లా నాయకుడు గుజ్జునూరి బాబురావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ,పాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుంచాల రమేష్, ప్రచార కార్యదర్శి చట్టబోయిన యాకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సలీం, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఓర్రె కవిత, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సూర్య నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాంకాళి సతీష్, ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు నాగేల్లి సుధీర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షుడు గుండు అజయ్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నద్దునూరి ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు అనుమండ్ల జగన్, సాయి చరణ్ రెడ్డి, కిరణ్, రాజ్ కుమార్, గుజ్జునూరి వినయ్, బోళ్ల సోమయ్య, గట్టి గోర్ల వెంకన్న, చిన్నాల వెంకన్న, బండి వెంకన్న, మండల గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సర్పంచులు, ఎంపీటీసీలు యువ నాయకులు ,బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల కష్ట సుఖాలలో తోడుంటా: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

కార్యకర్తలతో నిరంతరం కలిసి ఉంటున్నానని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, మీ వెంటే ఉంటున్నానని, మీరంతా కలిసికట్టుగా పని చేయాలని, తన గెలుపు కోసం ఈ నెల రోజులు పాటు కష్టపడితే, వచ్చే 5 ఏళ్ళు తను కార్యకర్తల అభివృద్ధి కోసం పని చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపల్ పరిధిలో జరిగిన వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంత్రి గ్రామాల వారీగా ఆదివారం ఆత్మీయ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసింది మనమేనని, గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇవ్వాళ గ్రామాలు అన్ని మౌలిక సదుపాయాలు సంతరించుకున్నాయి అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, ప్రజల వద్దకు పరిపాలనను తీసుక వచ్చామని, తొర్రూరు ను డివిజన్ కేంద్రము చేశామని, మున్సిపాలిటీ ని చేశామని ,రూ.150 కోట్లతో తొర్రూరును అభివృద్ధి పరిచాము అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకున్నం, ఇప్పటిదాకా గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించానన్నారు. ఇక కార్యకర్తల బాగోగులు చూస్తామని హామీ ఇచ్చారు. మన మధ్య ఏమైనా భేదాభిప్రాయాలు ఉంటే పక్కన పెడదాం అని, కలిసికట్టుగా పని చేద్దాం అని మంత్రి ఉద్బోధించారు. గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధిని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మన సంక్షేమ పథకాలను



ప్రజలకు వివరించాలి అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, మండలాల ఇన్ ఛార్జీలు, పార్టీ మండల, గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

పాలకుర్తి నియోజకవర్గ విద్యార్థులకు ఎల్లవేళలా తోడుంటానని, విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడు కుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం తొర్రూరు మండల కేంద్రంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావును బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో కొడకండ్ల, తొర్రూరు, పెద్దవంగర, దేవరుప్పుల, రాయపర్తి, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...పాలకుర్తి గ్రామీణ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు హైదరాబాద్ తరహా



కోచింగ్ వేల మంది విద్యార్థులకు పాలకుర్తి, తొర్రూరు కేంద్రంగా నిర్వహించి, ఉచిత భోజన సౌకర్యంతో పాటు, ఖరీదైన మెటీరియల్ అందించి, అత్యధిక మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్టు ద్వారా కృషి చేశామని చెప్పారు. పాలకుర్తి మండలంలో ప్రభుత్వ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల, ఇంటర్ కళాశాల తీసుకురావడం జరిగిందని, ప్రతి గ్రామగ్రామాన ప్రభుత్వ బడులకు కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామని, బీఆర్ఎస్వీ విద్యార్థులు మన అభివృద్ధిని గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గిలకత్తుల సోమశేఖర్ గౌడ్, బీఆర్ఎస్వీ కొడకండ్ల అధ్యక్షుడు ధరావత్ రాహుల్ గాంధీనాయక్, బీఆర్ఎస్వీ దేవరుప్పుల అధ్యక్షులు పందెనబోయిన మధు, బీఆర్ఎస్వీ రాయపర్తి అధ్యక్షుడు సత్తారి నాగరాజు, బీఆర్ఎస్వీ పెద్దవంగర అధ్యక్షుడు పానుగోత్ ప్రదీప్, తొర్రూరు మండల అధ్యక్షుడు మేడి రాకేష్ లు పాల్గొన్నారు.

కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి: ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

కేసిఆర్ తోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు మండలంలోని వావిలాల,బోటిమీదతండా, రాజ్యా తండా, నరసింహుల గూడెం, హెమ్ల తండా, కాచ్య తండా, గ్రామాల్లో ఆదివారం జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిన అంత ఏ రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెంద లేదని అన్నారు తెలంగాణ రాష్ట్రం వైపు ఇతర రాష్ట్రాలు చూస్తున్నాయని అన్నారు కేసీఆర్ తోనే తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి చెందిందని తెలిపారు అందులో మహబూబాబాద్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు ఇచ్చి అభివృద్ధి చెందేందుకు కృషి చేసిన వ్యక్తి అని అన్నారు అందుకోసం మళ్ళీ ఆదరించండి కారు గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధికి తోడ్పడండి అంటూ గ్రామాలలోని వీధుల గుండా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న వైస్ చైర్మన్ బొజ్జ్యా నాయక్ ఆ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎడ్ల మహేష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపి టీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేద ప్రజల సమస్యలు తీరుతాయి: ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అప్పుడే పేద ప్రజల సమస్యలు తిరుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ అన్నారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తో కలిసి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ వచ్చిన సందర్భంగా నూతనంగా మండలాన్ని కేంద్రానికి చేరుకున్న తరుణంలో కార్యకర్తలు ఘనంగా మంగళహారతులతో కోలాటాలతో పూలు చల్లుకుంటూ కార్యకర్తలు స్వాగతం పలికారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి గడపకు సోనియాగాంధీ తీసుకొచ్చిన 6 గ్యారంటీ కార్డులను ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్ జిల్లా నాయకులు కాసం రంజిత్ రెడ్డి పులి వెంకన్న శ్రీశైలం గూగుల అశోక్ యాదవ్ బండారు మల్లయ్య వెలిశాల దేవేందర్ రావు ఇట్టే దేవేందర్ రెడ్డి పెరుమాండ్ల



రావుల సతీష్ జిల్లా సోమయ్య వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం | అక్టోబర్ 30, 2023

మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన యువజన నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల



రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును సింగరాజుపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకులు తొర్రూర్ పట్టణంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కొమ్ము సాయి, సింగరాజుపల్లి యూత్ ఉపాధ్యక్షులు అంగడి రాజు, రాపాక జగన్, అన్నోజు విజయ్ కుమార్, వాంకుడోత్ నవీన్ నాయక్ తదితరులు కలిశారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలు : కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

కాంగ్రెసువన్ని మోసపూరిత మాటలు నమ్మరని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంవంటి ప్రజా సంక్షేమ పథకాలను ఒక్కటైన అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం ఆపార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లింగంపల్లి ప్రజల కోరిక మేరకు ప్రాజెక్ట్ రద్దు అయిందని అన్నారు. తిరిగి తాను గెలిస్తే, మరలా వచ్చి లింగంపల్లి ప్రాజెక్టు పనులు జరుగుతాయని అపోహలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పాలన కర్ణాటకలో 5గంటల కరెంటు ఇస్తున్నామని స్వయంగా ఆ డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ అన్నారని చెప్పారు. నియోజక వర్గంలో గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పని చేయాలని, పిమ్మట నియోజక వర్గంలో సాగు నీరందని ప్రతీ ఎకరాకు సాగు నీరు అందేవిధంగా మొదటి కార్యాచరణ ఉంటుందని అన్నారు. నియోజకవర్గ ఆత్మీయ



సమావేశ జయప్రదానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాటికొండ గ్రామం నుంచి పార్టీలో చేరిన వారిని బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, రాపోలు మధుసుధన్ రెడ్డి, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, పార్టీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

లింగాలఘనపురం :

స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసం వద్ద ఆదివారం లింగాల గణపురం మండలం, నెల్లుట్ల గ్రామనికి చెందిన 50మంది టీడీపీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కడియం శ్రీహరి పార్టీలోకి ఆహ్వానించారు. నెల్లుట్ల గ్రామ సీనియర్ నాయకులు చిట్ల భూపాల్‌రెడ్డి, గొరిగే మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజ్, నల్ల మైసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మోటే విరస్వామి పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ : డీఈఓ

నవతెలంగాణ జనగామ



ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం అవసరమని డీఈఓ కె రాము అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో తెలంగాణ సమురాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జిల్లా సమురాయ్ అధ్యక్షులు విక్రమ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడారు. శారీరక దృఢత్వంతోపాటు మానసికంగా బలంగా ఉండడానికి మార్షల్ ఆర్ట్స్ ఉపయోగపడుతుందన్నారు. ప్రధానంగా అమ్మాయిలకు శిక్షణ తప్పనిసరి అనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో కరాటే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తదైన సమురాయ్ శిక్షణ రాష్ట్రంలో మొదటిసారి జనగామ జిల్లాలో ప్రారంభం కావడం, ఇంతమంది శిక్షణ పొందడం అభినందనీయమని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు జనగామ, బచ్చన్నపేట్, నర్మెట్ట, ఎర్రగొల్ల పహాడ్ నుండి వచ్చిన విద్యార్థులతోపాటు, మహారాష్ట్ర, నల్గొండ, సూర్యాపేట నుండి విద్యార్థులు రావడం విశేషమని సమురాయ్ రాష్ట్ర అధ్యక్షులు భీమా ఉదయ్ అన్నారు. మొత్తం 150 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ చంద్రశేఖర్, రవి, పాయం సురేష్, సందేశ్, రవి, సయ్యద్, ఆసీర్ పఠాన్, అన్సారీక్ పర్వాన్, రియజుద్దీన్, వెంకటేశ్వర రావు, శ్రీనివాస రావు, వేణుమాధవ్ రావు, చంద్రశేఖర్ రావు, కృష్ణ, వెంకటేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీరెడ్డి కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. నేడు సోమవారం యశస్విని రెడ్డి తో పాటు ఝాన్సీ రెడ్డి లు మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డిలు పాలకుర్తి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లింగాల గణపురం మండలం నెల్లుట్ల క్రాస్ రోడ్డు వద్ద వేలాదిగా కార్యకర్తలు తరలివెళ్లి స్వాగతం పలుకుతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్ లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

పాలస్తీనా ప్రజలపై దుర్మార్గపు సైనిక దాడి ఆపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



యుద్ధకాండను అమానుష దాడులను వెంటనే ఆపాలి, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి పశ్చిమ దేశాల అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న యుద్ధకాండను అమానుష దాడులను వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు . ఆదివారం మండల కేంద్రంలో గ్రామ శాఖ సమావేశం తాటికాయల రేనా అధ్యక్షతన ఏర్పాటు చేయగా సోమయ్య హాజరై మాట్లాడారు. కొన్ని రోజులుగా ఇజ్రాయిల్ పాలస్త నాపై గాజాను కేంద్రంగా చేసుకొని బికార వైమానిక దాడులతో యుద్ధ కాండను కొనసాగిస్తుందని అన్నారు. ఇజ్రాయిల్ అమానుష దాడుల్లో 2 వేల మందికి పైగా చిన్నారులతో సహా సుమారు 6000 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. 78,000 మంది తీవ్రంగా గాయపడ్డారని, దాదాపు 10 లక్షల మంది శరణార్థులుగా మారారని అన్నారురు. వేల సంఖ్యలో భవనాలు నీటిమట్టం అయ్యాయని అన్నారు. చిన్నారులు క్షేత్రగాతులకు వైద్యం అందించేందుకు ఆస్పత్రులకు జనరేటర్లుకు కావలసిన ఇంధనాన్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా పాలస్తనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాట సుధాకర్, నరసింహ, బంగారు చిరంజీవి, సిద్ధం సోమన్న, అనిల్, నల్ల తీగల యాకయ్య, బాబు, వెంకటేశ్వర్లు, భారత లక్ష్మి, శోభ, కోమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



శంకంకు విశిష్ట పురస్కారం అవార్డు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కోత్తపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు జనగామ శంకర్‌కు కవి, రచయిత. విశ్రాంత ఉపాధ్యాయులు కొలిపాక బాలయ్య 85వ జన్మదిన శుభ సందర్భంగా ఆదివారం జనగామ ఓం సాయి గార్డెన్ లో విశిష్ట సేవ పురస్కార మహెూత్సవ కార్య క్రమం నిర్వహించారు. ప్రముఖ కవి, సాహితీవేత్త, తెలంగాణ అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిద్దారెడ్డి చేతుల మీదుగా జనగామ శంకర్ విశిష్ట పురస్కారం జ్ఞాపిక, సన్మానం అందుకున్నారు.

ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : వర్ధన్నపేట ఏసీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఏసీపి రఘు చందర్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాల పోలీసులు సైనిక కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్‌తో కలిసి ఏసీపి రఘు చందర్ మాట్లాడుతూ ప్రజల్లో మనోధైర్యాన్ని నింపేందుకే పోలీసు కవాతు నిర్వహించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. సాధారణ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసులు ప్రజల్లో భాగమేనని, ప్రజలకు ఎలాంటి అనుమానాలు ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ విపున్ జైస్వాల్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, సురేష్, సురేష్ కుమార్, పోలీస్ సిబ్బందితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సాహిత్య సేవా పురస్కారం

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన జీడి రమేష్‌కు సాహిత్య సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖ కవి, రచయిత సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి చేతుల మీదుగా జిల్లా కవి, రచయిత కొలిపాక బాలయ్య 85వ జయంతి సందర్భంగా అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. పురస్కారానికి గ్రామస్థులంతా అభినందనలు తెలిపారు.

ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన సింగపురం ఇందిర

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఎన్నికల ఇంచార్జీ కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ ను ఆదివారం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్టు ప్రకటిం చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : ఏసీపీ శ్రీనివాసరావు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

రక్తదానంతో మరొకరికి ప్రాణదాత అవుతారని ఏసీపీ సుందరగిరి శ్రీనివాస రావు అన్నారు. పోలీసుల సంస్మరణ దినం సందర్భంగా ఆదివారం సబ్ డివిజన్ పోలీసు శాఖా ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు యువకులు, పోలీసులు రక్తదానం అందించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేయడం వల్ల మరికొంతమందికి స్ఫూర్తి కలిగిస్తుందని, ఆస్ఫూర్తి మరో వందల మంది ప్రాణాలు నిలబెట్టిడానికి పనికొస్తుందని అన్నారు. సీఐలు సట్ల రాజు, ఎడవెళ్ళి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు నాగరాజు, హరిక్రిష్ణ, వినయ్ కుమార్, రఘుపతి, ఏఎస్సై రాజమౌళి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం :

స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా జనగాం రూరల్ సీఐ ఎడవెళ్లి శ్రీనివాస్ రెడ్డి, లింగాలఘనపూర్ ఎస్సై భోగ ప్రవీణ్ అధ్వర్యంలో నెల్లుట్ల యువత హాజరై రక్తం దానం చేశారు. భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొత్తకొండ గంగాధర్ , దామెర ప్రభాకర్ , బెల్లంకొండ ప్రణయ్, దామేర నాగరాజు , ఓరుగంటి రాజు , ధీరజ్ , భాను తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం అక్టోబర్, 30 2023

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- ఆహ్వానించిన రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి



నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. కొత్తగూడ మండలం మైలారం, పోగుల్లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి ఆదివారం పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని సతీష్ రెడ్డి అన్నారు. నాగజ్యోతి బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు కారు గుర్తుకే ఓటేయాలని నిర్ణయం తీసుకున్నారని ములుగులో, రాష్ట్రంలో బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు.

బలవంతంగా కండువా కప్పారు

- బీఆర్ఎస్‌ను వీడే పరిస్థితే లేదు : నాయకులు

నవతెలంగాణ-పలిమెల

బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని పలిమెల మండలం కామన్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే తమ్ముడు శ్రీనుబాబు ప్రచారంలో భాగంగా కమాన్‌పల్లి వచ్చి తమ ఇండ్లలోకి చొరబడి బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పారన్నారు. కాగా తాము వెంటనే పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతికి సర్పంచులు అలం సత్యనారాయణ, రేగా నరేష్ పార్టీ నాయకులు మడే సత్యనారాయణకు ఫోన్ చేసి తామే స్వయంగా పలిమెల వెళ్లి వారి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. తిరిగి తిరుపతి సమక్షంలో వాసం సమ్మయ్య, వాసం సుధాకర్,వాసం బక్కయ్య కుర్సం బాపు,మల్లేష్ రాములు పలువురు ఆదివారం చేరారు. సర్పంచులు అలం సత్యనారాయణ, రేగా నరేష్, యూత్ నాయకులు సత్యనారాయణ, మట్టిసత్యం, జనగామ సురేష్, కుమ్మరి తిరుపతి, పోచమల్లు, మధు పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం : మెండా

నవతెలంగాణ -మహాముత్తారం

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించి మద్దతు కూడా పెట్టుకుని మరో మారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును గెలిపిద్దామని మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మహ ముత్తారం మండలం జీలపల్లి గ్రామంలో పార్టీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేగా పుట్టమధన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడపర్తి మల్లిక సత్యనారాయణ, ఎంపీ టీసీ అర్జున్, కాటారం మార్కెట్ డైరెక్టర్ రాజిరెడ్డి ఉప సర్పంచ్ వెంకయ్య వార్డు సభ్యులు కిరణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టెండర్లు నిలిపేయాలి : ఉపేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రస్తుతం కొనసాగుతున్న ఇసుక టెండర్లను నిలిపివేసి కాళేశ్వ రం ప్రాజెక్టు గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీలో పలిమెల మండలం పంకెన లో లక్ష్మీ దేవర ట్రైబల్ ఇసుక క్వారీ కాంట్రాక్ట్ పరస్పర సహకారం సంఘం కు కేటాయించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పట్టం ఉపేందర్, నంగారామే రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీరా పుల్సింగ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీ య ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కూడా చట్టం కింద గిరిజనులకు జీవనోపాది కోసం ఇసుక క్వారీలు కేటాయించి ఆదుకోవడం కోసం ఏర్పడిన రిజర్వేషన్ చట్టాలను అధికారులు కమీషన్ల కోసం కాలరాస్తున్నారని మండిపడ్డారు. 28 ఫిబ్రవరి 2023లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి లక్ష్మీ దేవర సహకార సంఘంకు ఇసుక క్వారీ కేటాయించడం కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. కాని నిబంధనలను ఉల్లంఘించి 15 సెప్టెంబర్ నెలలో మాకు సమాచారం ఇవ్వకుం డానే టెండర్ ద్వారా వంకెన అసుక క్వారీకి టెండర్ చేయడం జరిగిందని అన్నారు. ఈవిషయమై 22 సెప్టెంబర్ లో తాము హైకోర్టుకు వెళ్ళివించామన్నారు. రిజర్వేషన్‌లో గిరిజన హక్కు లకు భంగం కలిగించే విధంగా అధికారులు టెండర్ లు పిలు వడం పట్ల మండిపడ్డారు. తమకు అన్యాయం జరిగితే ఊరుకు నేది లేదని అన్నారు. అన్యాయం చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చల ఎర్రయ్య, తుడుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి రామినేని సురేందర్, ఆదివాసి భూపోరాట రాష్ట్ర అధ్యక్షులు పొడుగు రామారావు, జిల్లా అధ్యక్షుడు తుడుందెబ్బ మడే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్...

నవతెలంగాణ -మల్హర్‌రావు

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి గ్రామాల్లో తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హమీలు అన్ని అమలు చేస్తుందన్నారు. మాజీ ఎంపీపీ ఇసనపు రవి, సర్పంచ్ జగన్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.

కాటారం :

కాటారం మండలం గారెపెల్లి, గంగారం, రేగుల గూడెం, గుండ్రాత్ పల్లి, గంగపురి, కొత్తపల్లె, సుందర్ రాజ్ పేట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరోగ్యానికి పథకాలపై ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే ఇచ్చిన ఆరు గ్యారంటీలకు మొదటి సంతకం చేస్తుందన్నారు. అవినీతి అధికార పార్టీని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండల అధ్యక్షులు వే మునూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళ మండల అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, నాయిని శ్రీనివాస్, సర్పంచులు టి దేవేందర్ రెడ్డి, రఘురాం నాయక్, సిహెచ్ తిరుపతిరెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు...

మహాదేవపూర్ :

తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని నాయకులు అన్నారు. కాళేశ్వరంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు. అలాగే పలిమెల మండలం లెంకలగడ్డలో దుద్దిల్ల శ్రీను బాబు ఆధ్వర్యంలో 6 గ్యారంటీల పథకాల కార్డులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చెన్నూరి శ్రీనివాస్ బీఆర్ఎస్ నుండి దుద్దిళ్ళ శ్రీను బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షులు చిన్నన్న, యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.







బడే నాగజ్యోతి గెలుపునకు కృషి చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం పస్రా గ్రామంలో ఆదివారం సూరపనేని సాయికుమార్ మండల అధ్యక్షుని అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు మండల సమన్వయ సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని గోవిందరావుపేట మండలం నుండి 6000 మెజార్టీతో బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని మండల అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను అభ్యర్థించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుర్ర సురేందర్, భూక్యా దేవా, డాక్టర్ హేమాద్రి, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, ఉట్ల మోహన్, పృథ్వీరాజ్ ఉట్ల గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా, కోపరేటివ్ బ్యాంకు డైరెక్ట్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, ఎస్ సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు భూక్యా సుమలత, గజ్జి ఎలంధర్ ఎం వెంకన్న సీనియర్ దామోదర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, బూత్ కమిటీ మెంబర్స్ 100 ఓట్ల సభ్యులు యూత్ సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సుకుమార్ ఉన్నత స్థాయిలో ఎదగాలి

- డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

డాక్టర్ సుకుమార్ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డాక్టర్ సుకుమార్ ఉన్నత చదువులకు వెళుతున్న క్రమంలో డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మృదు స్వభావిగా స్థానికుడిగా వైద్య సేవలు అందించి ప్రజల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన సుకుమార్ మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- ఆహ్వానించిన ఎమ్మెల్యే దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

వెంకటపూర్ మండలం గుర్రంపేట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరై వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి సీతక్క మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడుతున్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తున్నానని అన్నారు. అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను బీఆర్ఎస్ నాయకులు పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుతిన్నదని అన్నారు. అనేక హమీలు ఇచ్చి మోసగించారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నాం

గోవిందరావుపేట :

ఇతర పార్టీల మోసాలను గ్రహించి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని ములుగు ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో సహ పస్రా తదితర గ్రామాల నుండి 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని అన్నారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, గోవిందరావుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు,పస్రా పసర గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | అక్టోబర్ 30, 2023

ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం మేడారంలో పూజలు

నవతెలంగాణ-భూపాలపల్లి



రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క ,సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోకిడి అశోక్ మాట్లాడుతూ.. గండ్ర వెంకటరమణారెడ్డి పాలనలో భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. అభివృద్ధే తిరిగి ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అర్బన్ బీఆర్ఎస్ నాయకులు గోగు మల్లయ్య, దొంగల శంకర్, బొచ్చు రవీందర్, బోయిని మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి

- పస్రా సీఐ శంకర్

నవతెలంగాణ- తాడ్వాయి

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని పస్రా సీఐ శంకర్ అన్నారు. ఆదివారం సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలీసు బలగాలతో స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. సీఆర్పీఎఫ్ ఏసి వర్గీస్, సీఆర్పీఎఫ్ సివిల్ పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సీఐ పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల

త్వరలో రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని చల్లగారిగ, జూకల్, నవాబుపేట, చిట్యాల తిరుమలాపూర్, గుంటూరుపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం సీఐ వేణు చందర్ ఎస్సై రమేష్ తో కలిసి పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పకడ్బందీగా బందోబస్తు చేపట్టేందుకు తగు చర్యలు చేపడుతూ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

జనజీవనంలోకి రావాలి : ఎస్సై

నవతెలంగాణ - కాటారం

మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవనంలోకి రావాలని కాటారం ఎస్సై అభినవ్ అన్నారు. ఆదివారం కాటారం మండలం అంకుశపూర్ గ్రామ పంచాయతీ పరిధి దస్తగిరిపల్లిలో పర్యటించారు. కొన్ని సంవత్సరాల నుంచి మావోయిస్టుగా పనిచేస్తున్న అన్నే సంతోష్ తల్లిదండ్రులను పరామర్శించారు. బట్టలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అజ్ఞాత నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిసేలా చూడాలని కోరారు. సంతోష్ జనజీవన స్రవంతిలో కలిస్తే అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎస్సై వెంట ఎస్సై-2 సురేష్, ప్రొబిషనరీ ఎస్సై ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ ఐలి రాజబాబు పోలిస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముమ్మురంగా వాహన తనిఖీలు

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎస్సై జె రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సిబ్బందితో కలిసి చిట్యాల మండలం నవాబుపేట మొగ్గులపల్లి రహదారుల మధ్య వాహనాల ముమ్ముర తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేల కన్నా ఎక్కువగా ఉంటే సరైన ధ్రువ పత్రాలు సమర్పించి తీసుకెళ్లాలని అన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలే.. : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ రాష్ట్రంలో కరెంటు కష్టాలు మొదలవుతాయని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అమెరికాలో మూడు గంటల కరెంటు చాలని వ్యాఖ్యలు చేయడం రైతులపై ఉన్న ప్రేమ తెలిసిపోయిందని భూపాలపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ మంత్రి బసవరాజు సారయ్యతో కలిసి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడారు. రైతులకు మేలు చేసే విధంగా 24 గంటల కరెంటు ఇస్తుంటే రేవంత్ రెడ్డి కడుపు మంటతో మాట్లాడడం సరైనది కాదన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటకలో ఏడు గంటలు అనుకున్నాముగాని ఐదు గంటలు మాత్రమే ఇస్తున్నామని స్పష్టం చేయడం జరిగిందని, పిసిసి అధ్యక్షుడు మాత్రం మూడు గంటల కరెంటు మాత్రమే చాలని అంటున్నారన్నారు. మూడు గంటల కరెంటు కావాలా 24



గంటల కరెంట్ కావాలా ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధు అవసరం లేదని ఎన్నికల అధికారులకు వినతిపత్రం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. 6 గ్యారంటీలంటూ ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి ఎవరు అనేది గ్యారెంటీ ఉందా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగట్లో సరుకు లాగా ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకున్నాడని ఆశావాహులు టిక్కెట్లు రాక గాంధీభవన్‌కు తాళం వేసుకునే దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే శ్రీరామరక్ష అన్నారు. జిల్లా కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాలు, అట్లాగే 100 మందితో మెడికల్ కళాశాల ప్రారంభించామని, 100 పడకల ఆసుపత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అనేక అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామపంచాయతీ గా ఉన్న భూపాలపల్లి నేడు జిల్లా కేంద్రంగా ఏర్పడి అత్యంత వేగంగా అభివద్ధి చెందుతుందని అన్నారు. నిన్ననే మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారిని భూపాలపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరామన్నారు. కార్యకర్తలు, నాయకులు వర్గాలు లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పార్టీ టౌన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, స్థానిక పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన ప్రజారంజక పాలన : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-మంగపేట

ప్రజల బాగోగులే ప్రధానంగా పని చేసిన కాంగ్రెస్ పార్టీది ప్రజారంజక పాలన అని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఆదివారం మండలానికి వచ్చిన సీతక్క మండలంలోని కమలాపురం, మంగపేట, గంపోనిగూడెం, బోరునర్సాపురం, మల్లూరు, నర్సింహాసాగర్, రమణక్కపేట, రాజుపేట గ్రామాలలో



పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆకర్షితులైన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 600మంది నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీతక్క వెంట కొమరం ధనలక్ష్మి అయ్యోరి యానయ్య ఉన్నారు.

టీఎస్ ఆర్టీసీ అద్దె బస్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తా..

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

టీఎస్ ఆర్టీసీ అద్దె బస్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తానని, ఆర్టీసి అనుబంధ కార్మిక సంఘాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇవ్వడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ములుగు ఎమ్మెల్యే డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆర్టీసి అద్దె డ్రైవర్లు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన సీతక్క ఆర్టీసి కార్మిక సంఘాల సమస్యలను తొలగించేలా చర్యలు తీసుకుని ఇందిరమ్మ పాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఆర్టీసి కార్మిక సంఘాల సమస్యలు, గత ఇరవై ఏండ్లుగా అద్దె డ్రైవర్లుగా పని చేస్తున్న వారి సమస్యల్ని బీఆర్ఎస్ పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలు,రాష్ట్ర వ్యాప్తంగా ఒకే పని విధానం, ఒకే వేతనం చెల్లిస్తామని, అద్దె బస్సు కార్మికులను సంస్థ ఉద్యోగులుగా



గుర్తించి పీఎఫ్, ఇఎస్ఐ. సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 3150 అద్దె బస్సుల్లో పదివేల మంది కార్మికులకు, వారి కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తామన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న అద్దె కార్మికులకు శాశ్వత పరిష్కారం అందిస్తామని అన్నారు. ప్రతి అద్దె బస్సు కార్మికునికి బస్ డిపో దగ్గరి నుండి బస్ పాస్ కల్పించి, అన్ని బస్సుల్లో ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దె బస్ కార్మిక యూనియన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సేన బలపర్చిన ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల సరిత

నవతెలంగాణ - ములుగు



తెలం గాణ ప్రజా సేన ములుగు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఏటూర్‌నాగా రం గ్రామానికి చెందిన కొప్పుల సరిత అలియాస్ రాజక్కను బరిలో దింపనున్నట్లు తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మకంటి రమేష్ వర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ తెలంగాణ ప్రజా సేన కొప్పుల సరిత అలి యాస్ రాజక్కకు పూర్తి మద్దతు తెలుపు తుందని రాజక్కను గెలిపించుకోవడానికి ప్రజా సేన కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజా సేన బహుజన రాజ్యాధిబ కారం లక్ష్యంగా ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో బహుజనుల బలం చూపించు కోవడం కోసం తెలంగాణ ప్రజా సేన తెలం గాణ రాష్ట్రంలో 20 స్థానాల్లో పోటీ చేస్తుం దన్నారు. కొప్పుల సరిత అలియాస్ రాజ క్క ను ములుగు నియోజక వర్గంలో అత్యధిక మె జార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి : పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

సేవాస్ఫూర్తితో పేద వర్గాలకు అందించే గ్రామీణ వైద్యుల సేవలకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ హమీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్‌లో ఆర్ఎంపీ, పీఎంపీలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవలు అందిస్తుంటారని, వారి సేవాస్ఫూర్తికి తగిన సహకారం అందిస్తానన్నారు. మంథని కేంద్రంగా ఆర్ఎంపీ పీఎంపీలకు సౌకర్యవంతంగా ఓ భవనం నిర్మిస్తామని అన్నారు. ఆర్ఎంపీ పీఎంపీలకు శిక్షణ కార్యక్రమాలకు సైతం తనవంతు సహకారం అందిస్తానన్నారు. పేదవర్గాలకు సేవ చేసేలా ఆలోచన చేయాలని, హైదరాబాద్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు



వచ్చి ఆస్పత్రిని ఏర్పాటు చేసుకుని ఉచితంగా సేవలు అందిస్తోందని అన్నారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతంలో పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ప్రజలను పట్టించుకోలేదని, మీలాంటి వారి సమస్యలను విస్మరించారన్నారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక సేవలు అందించామని, ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలను అందించామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇటు ప్రభుత్వం ద్వారా అటు తన సొంతంగా సేవలు అందించేలా ప్రత్యేక ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. ఆర్ఎంపీ, పీఏంపీలు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పేదవర్గాలకు సేవ చేయాలన్నదే తన ఆశయం అని, ఆ దిశగా తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

బీజేపీలోకి చల్ల నారాయణరెడ్డి

కాటారం : కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి కాషాయతీర్థం పుచ్చుకు న్నారు. ఆదివారం పార్టీ అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. నారాయణ రెడ్డికి కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా యణరెడ్డి మాట్లాడుతూ అవినీతి కుటుంబ పాలన లేకుండా చేసేందుకు తెలంగాణ ప్రజలం తా బిజెపితో నడవాలని పిలుపునిచ్చారు. మంథని అసెంబ్లీ నియోజవర్గం బిఆర్ఎస్ నుండి టికెట్ ఆశించినప్పటికీ ఆ పార్టీ పాత అభ్యర్థి, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు అవకాశం కల్పించడంతో ఆ పార్టీలో ఉండలేక రాజీనామా సమర్పించి బీజేపీ తీర్థం పుచ్చుకున్నట్టు తెలిపారు.

మల్హర్‌రావు : కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం వివేక్,బీజేపీ పార్టీ చేరికల కమిటీ అధ్యక్షులు ఈటెల రాజేందర్ సమక్షంలో ఆదివారం కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడారు మంథని నియోజకవర్గంలో హత్య రాజకీయాలు, అక్రమాలకు తావు లేకుండా రూపు మాపడానికి దాదాపు 300 మందితో బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగిందన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగాజోగేశ్వరరావు

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కన్నం యుగేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గొర్రె శశి కుమార్ ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం లింగంపల్లి జోగేశ్వరరావును బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. పార్టీ అభివద్ధి కొరకు పాటుపడాలని వారు కోరారు. కాగా ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల మండల ప్రధాన కార్యదర్శి మంతిని రాజేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రామిశెట్టి మనోజ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

తెలంగాణ ఉద్యమకారుల సంఘం

నవతెలంగాణ- తాడ్వాయి



తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని, వారి సంక్షేమానికి "సంక్షేమ బోర్డును" ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మురహరి బిక్షపతి, జిల్లా కన్వీనర్ లకావత్ చందులాల్ అన్నారు. ఆదివారం మండలంలోని మేడారం వనదేవతల సన్నిధిలోని కంక వనంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు డేగల సలేందర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు మురారి బిక్షపతి, జిల్లా కన్వీనర్ లకావత్ చందూలాల్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఉద్యమకారులు ప్రాణాలను ఫణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల వయసు మీద పడడంతో ఆరోగ్య సమస్యలతో పాటు, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమ ఉద్యమకారులను గుర్తించి, వారి సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, విద్యా ఉద్యోగ అవకాశాలు, వాళ్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులను అందించి, ప్రత్యేక సౌక ర్యాలు కల్పించాలని తెలిపారు. ఉద్యమకారుడు ఏనుగుల సాంబశివరావు మాట్లాడుతూ 2000 లో చంద్రబాబు సీఎంగా ఉన్న సందర్భంలో సీఎం సెక్యూ రిటీ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం నౌకరిని వదులుకొని ఇంటికి వచ్చి నిరుద్యోగిగా, పిల్లల భవిష్యత్తు కుటుంబ భవిష్యత్తు సమస్యలు ఎదుర్కొంటూ నానా ఇబ్బందులు పడుతు న్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఫ్రీడమ్ ఫైటర్ వలే తెలంగాణ ఉద్యమకారులను కూడా గుర్తించి, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమే అన్నారు. చాలామంది ఉద్యమకారులు, మేధావులు ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ ఉద్యమకారుల నుండి ఎన్నికల బరిలో నిలబడతామని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పత్తి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంటి భద్రయ్య, పప్పు వెంకట్ రెడ్డి, డాగల సలెందర్, అజ్మీర సురేష్, రాజేశ్వరరావు, వంగ ప్రభాకర్, టిఆర్ఎస్వి విద్యా విభాగం జిల్లా అధ్యక్షులు నరేందర్, రెడ్ల శ్రీనివాస్, చుక్క గట్టయ్య, నామాల మురళి, వెంకన్న, బండారు చంద్రయ్య, ఊకె రామయ్య, చల్ల రజినీకాంత్ రెడ్డి, రంగు సత్యనారాయణ, పిన్నింటి మహేందర్ రెడ్డి,సల్లూరి లక్ష్మణ్, తదితర 200 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు.....



గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-గణపురం

2023 అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర వెంకట రమణ రెడ్డి ని గెలిపించాలని ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం, పోచమ్మ తల్లి గుడి, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడప గడప కు తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడగానే జరిపే పనుల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు గుర్రం తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



సి-విజిల్ యాప్ ద్వారా ప్రతి ఒక్క పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జిపిఎస్ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని అన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని అన్నారూ. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.



మేనిఫెస్టో చైర్మన్‌ను కలిసిన తెలంగాణ నిరుద్యోగుల సంఘం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆదివారం గాంధీ భవన్ లో తెలంగాణ నిరుద్యోగుల సంఘము నాయకులు, ప్రొఫెసర్ డాక్టర్ రియాజ్ కలిశారు. ఈ సందర్భంగా జాబ్ క్యాలెండర్, టిఎస్పీఎస్సి ప్రక్షాళన,అధికారంలోకి వచ్చిన సం.లోపు 2లక్షల ఉద్యోగాల భర్తీ, 26వేల ప్రభుత్వ పాఠశాలలకు వర్తించే విధంగా మెగా డీఎస్సి నిర్వహిస్తామని శ్రీదర్ బాబు హామీ ఇచ్చినట్టుగా తెలిసింది. ఇందుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నేడు బడే నాగజ్యోతి పర్యటన : బీఆర్ఎస్

నవతెలంగాణ- తాడ్వాయి

నేడు ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, జిల్లా ఇన్చార్జులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి విస్తతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటల వరకు మేడారం, సమ్మక్క- సారలమ్మ వనదేవతలను దర్శించుకుని, ఊరట్టం, కాల్వపల్లి సందర్శించి అక్కడ సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడి, భోజనానికి మధ్యాహ్నం 12:30 కు బయ్యక్కపేట వెళ్లి, అక్కడ సర్పంచ్ గుర్రం రమ సమ్మిరెడ్డి ఇంట్లో లంచ్ చేసి, అక్కడ కార్యకర్తలతో మాట్లాడి, నాలుగు గంటలకు నార్లాపూర్ లో, ఐదు గంటలకు గోనెపల్లి, 6 గంటలకు వెంగలాపూర్, 7.30 పీఎం కు కాటాపూర్, ఐలాపురం తదితర గ్రామాలను సందర్శించి సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పర్యటన విజయవంతం చేయాలని వారు కోరారు.

వికలాంగుల సంక్షేమానికి సీఎం పెద్దపీట

బీఆర్ఎస్ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి

నవతెలంగాణ - ములుగు

వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు మంచోజు చంద్ర మౌళి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అందులో భాగంగానే వికలాంగుల పెన్షన్ 4వేల 16 రూపాయలకు పెంచినదని, అదేవిధంగా పెన్షన్ 5016 రూపాయలకు కూడా పెంచుతామని మేనిఫెస్టోలో ప్రకటించడం చాలా సంతోషదాయకమనీ అన్నారు. దళిత బంధం పథకంలో గాని ఇటీవలే ప్రకటించిన గహలక్ష్మి పథకంలో గాని వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కోటాను కేటాయించడం జరిగిందని రానున్న రోజులలో కూడా కెసిఆర్ నాయకత్వంలో వికలాంగులను అన్ని రంగాలలో అభివద్ధి చేసే దిశగా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడతారని ఆశిస్తున్నామని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అంబట్ పల్లి గ్రామానికీ చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు కాట్రేవుల మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం వారికి కండువా కప్పియువనేత దుద్దిళ్ళ శ్రీను బాబు పార్టీ లోకి ఆహ్వానించారు. మరో బీఆర్ఎస్ నాయకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటిపల్లి సర్పంచి విలాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



కాంగ్రెస్ పార్టీ లోకి వలసల పర్వం

పలిమెల మండలంలోని పంకేన గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు 20 మంది కాంగ్రెస్ లో చేరారు. కామన్ పల్లి గ్రామంలో 1వ వార్డు మెంబర్ వాదం శకుంతల సమ్మయ్య, ఆలం విశ్వనాథ్, వాసం బక్కయ్య, వాసం సుధాకర్, కురుసం బాపు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు. పలిమెల గ్రామంలో జనగాం రమేష్ సుజాత, జనగామ సీనేసులు,గోమస సారయ్య, గోమస సురేష్ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో శ్రీ దుద్దిళ్ళ బాబు సమక్షంలో ఆదివారం చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నాన్న యూత్ అధ్యక్షులు దందర రాజేంద్ర నాయకులు వెంకటస్వామి పాల్గొన్నారు.



మహాముత్తారం : మహాముత్తారం మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం వారికీ శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపిటిసి తోలేం వెంకటేష్, మాజీ సర్పంచ్ పోచయ్య, యువ నాయకులు విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రా పెల్లి కోట గ్రామానికి చెందిన యువకులు ఆర్మీ, పోస్టల్ శాఖలో ఉద్యోగాలు సాధించడం పట్ల మహాదేవపూర్ ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు శాలువాతో సత్కరించి సన్మానించారు. అగ్నివత్ ఆర్మీ టెక్నికల్‌గా అప్పాల ప్రశాంత్, పోస్ట్ మాస్టర్‌గా కట్రేవుల ప్రవీణ్ కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే ఆగకుండా కష్టపడి ఉన్నతంగా ఎదగాలని ప్రోత్సహించారు. ఇంతటి పోటీలో కూడా నెగ్గి ఉద్యోగం సాధించిన అభ్యర్థులను వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. యువకులు చెడు మార్గాలను అనుసరించకుండా వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి జీవితాలను తీర్చిదిద్దుకుని ఇతరులకు ఆదర్శంగా నిలువాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇతరులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజక్క సమ్మయ్య ఉపసర్పంచ్ శ్రీశైలం గ్రామ కార్యదర్శి బల్ల సజన్ మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నాయకులు పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాత్రికేయుడు లచ్చయ్య యాదవ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్

సీనియర్ పార్టీకేయుడు లచ్చయ్య యాదవ్‌ను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పాత్రికేయ వత్తిలో నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న గ్రామ పాత్రిసకేయునికి సన్మానించడం గర్వకారణమని అన్నారు. పాత్రికేయ వత్తిలో ఉంటూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన తనున్నానంటూ ముందుండి సహాయ సహకారాలు అందించే మనస్తత్వం తనది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం 83వ వర్ధంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



కొమరం భీమ్ 83వ వర్ధంతి వేడుకలను మండలం లోని పసర సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తుడుందెబ్బ, ఆదివాసీ ఉద్యోగులు, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తుడుందెబ్బ మండల అధ్యక్షులు వట్టం. సురేష్ జెండా ఆవిష్కరణ చేసి భీం విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కష్ణ మాట్లాడుతూ కుమరం భీముని ఆదివాసీలు గోండు బొబ్బిలిగా పిలుచుకుంటారని, జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఉద్యమించి ప్రత్యేకమైన ఆదివాసి రాజ్యం కోసం స్వపరిపాలన కోసం ఆదివాసి హక్కుల కోసం నిజాం పాలకులతో వ్యతిరేకంగా పోరాడిన ఒక గొప్ప ఆదివాసి నాయకుడని కొనియాడారు. రాష్ట్రంలోని ఆదివాసి తెగల కోసం ఉద్యమించడం జరిగింది. వారి స్ఫూర్తిని ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకొని వారి యొక్క ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు విద్య రంగంలో ముందంజలో ఉండాలన్నారు. ఆదివాసి చట్టాలు హక్కులు తెలుసుకొని అభివద్ధి పయనంలో ముందంజలో ఉండాలని రాజ్యాగం ద్వారా కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు మహిళా సంగం నాయకురాలు పెనక. సుగుణ, గొంది. రాంచందర్, యాలం ఆదినారాయణ, కొమరం. నర్సయ్య, కల్తీ. కష్ణ మూర్తి, సుతారి రమేష్, పాపారావు, వెంకన్న అలేం. భాస్కర్, పండు, గ్రామ సర్పంచ్ ముద్దబోయిన. రాము, మాడెం సాయిబాబా, గొంది కిరణ్ పెందాకట్ల. బాలరాజు, చర్ప లక్ష్మి నారాయణ, కుంజా. నారాయణ, ఈక. నేతాజీ, మహేష్, వివిధ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com



అధిష్టానం నిర్ణయంకు కట్టుబడి ఉంటా...

ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని ఎస్ఆర్ఐ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అధిష్టానం నిర్ణయం మేరకు అభ్యర్థితో కలిసి పనిచేయాలని సూచించారని ఆదివారం స్థానిక భార్గవి గార్డెన్స్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేని యశస్వినికి టికెట్ ఇచ్చారని నిరాశ వ్యక్తం చేశారు. రెండు మూడు రోజుల్లో నూతనంగా వచ్చిన అభ్యర్థి ఆయన, ఆయనతోపాటు ఉన్న నాయకులను కలిసి వస్తేనే సానుకూలంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విరారెడ్డి దామోదర్‌రెడ్డి, అల్లం ప్రదీప్ రెడ్డి, యాకస్వామి, ఎర్రయ్య, రవీందర్‌నాయక్, నర్సింగరావు, మహేందర్ రెడ్డి, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-లింగాలఘనపురం

గడప గడపకు కాంగ్రెస్ లో భాగంగా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గుమ్మడవెల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి నర్సింహులు(శివకుమార్),యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపత్, మాజీ జడ్పీటీసీ గోసంగి కిష్టయ్య, సీనియర్ నాయకులు కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు దండిగా ఐలయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ -లింగాలఘనపురం

మండలం వనపర్తి గ్రామనికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన 25 మంది యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. బీఆర్ఎస్ మీద నమ్మకం లేక విసుగుచెంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన హామీలకు ఆకర్షితులై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా అధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, వనపర్తి. గ్రామశాఖ అధ్యక్షుడు మన్నే యాదవరెడ్డి, నీల మోహన్ నియోజకవర్గ అధ్యక్షుడు బస్వాగని అనిల్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు చీటకొరు సంపత్, కౌడా ఆంజనేయులు, వనపర్తి యువజన నాయకులు, అసర్ల ఉపేందర్ పాల్గొన్నారు

తెలంగాణకు ద్రోహం చేసిన కేసీఆర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ద్రోహం చేసారని మాజీ మంత్రి ఎమ్మెల్యే అభ్యర్థి గుండె విజయరామరావు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని విలేకరులతో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుని దాచుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ కు చాలా ద్రోహం చేసాడని ఘనపూర్ ప్రజలు కెసిఆర్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు. అందు కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సంపత్, నాగరాజు, వెంకట్ రెడ్డి, కె నాగరాజు, వీరస్వామి,విజయ్,సతీష్, పరుశరాములు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల జాతీయ రహదారిపై లైట్స్ మరమ్మతులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

నెల్లుట్ల గ్రామ జాతీయ రహదారిపై లైట్స్ గతకొద్ది రోజుల నుండి రాకపోవడంతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామ ప్రజల ద్వార తెలుసుకొన్న, తక్షణమే స్పందించి ఆదివారం సంబంధిత అధికారులతో మాట్లాడి దగ్గర ఉండి లైట్స్ మరమ్మతులు చేయించారు. సమస్యను పరిష్కరించిన జనగామ జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డిని గ్రామ ప్రజలు, వాహనదారులు అభినందించారు. గ్రామ రైతు సమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, కుర్రెముల బాలనర్సయ్య, గంగరబోయిన యదగిరి, మాజీ ఉప సర్పంచ్ మారబోయిన కుమార్, నల్ల కుమార్, వంగ సతీష్, నల్ల స్వామి, మటన్ కుమార్, చిన్నం యదగిరి, బొట్ల రాజు, చిన్నం మల్లేష్, ప్రభాకర్, బండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఆగారెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం

రెడ్డి సంక్షేమ సంఘం మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవనం లో ఎన్నుకోవడం జరిగింది, గౌరవ అధ్యక్షులుగా చల్లా నర్సిరెడ్డి , నర్రా సుదర్శన్ రెడ్డి, గౌరవ సలహాదారు. మార్పు శ్రీనివాసరెడ్డి జనగాం వక్రోధర్ రెడ్డి. ,మంద శ్రీధర్ రెడ్డి ఏ వెళ్లి ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్షులుగా ఐలేని ఆగిరెడ్డి, ఉపాధ్యక్షులు, పోరెడ్డి ఎలేందర్ రెడ్డి, బీరం లక్ష్మారెడ్డి, బిల్లాల మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి, కామెడీ రాజశేఖర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి నాయిని సురేందర్ రెడ్డి, కోశాధికారి వేమల్ల కృష్ణారెడ్డి కార్యవర్గ సభ్యులు, నర్రా శరభారెడ్డి, కొండేటి దామోదర్ రెడ్డి, పప్పు రాజేశ్వర్ రెడ్డి, గనుగుపాటి శ్రీనివాస్ రెడ్డి , చెట్టు పెళ్లి రవీందర్ రెడ్డి, రావికుంట రాంరెడ్డి, సిహెచ్ సాంబశివారెడ్డి , సిహెచ్ రమేష్ రెడ్డి, కీసర మల్లారెడ్డి, పో రెడ్డి రాంరెడ్డి కమిటీని ఎన్నుకున్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : బీజేపీ

నవతెలంగాణ-గణపురం



కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని అప్పయ్యపల్లి నగరం పల్లి కొండాపురం బంగ్లా పల్లి కొండంపల్లి గ్రామాలలో బీజేపీ భరోసా యాత్ర గణపురం మండల అధ్యక్షులు జిట్టబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ కుటుంబ పాలనను అంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్. పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాథరెడ్డి పోన్నాల కోమరన్న. శ్రీనివాస్. మండల ఉపాధ్యక్షులు చింతిరెడ్డి పాపిరెడ్డి, జనగం శ్రీనివాస్, భూక్యా హరిలాల్. మండల ప్రధాన కార్యదర్శి మాదస్ మొగిలి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ పాల్గొన్నారు.

సీబీసీ చర్చ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



19వ డివిజన్ లేబర్ కాలనీలోని సీబీసీ చర్చ్ నూతన కార్యవర్గానికి తూర్పు ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. సీబీసీ చర్చి నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ఆదివారం చర్చిలో సమావేశాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా చర్చి నూతన కమిటీ అధ్యక్షుడు పి ఆర్ సాల్మన్, కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీబీసీ చర్చి అంటే తనకు సెంటిమెంటు అని ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. చర్చికి విధులు కేటాయించి అభివద్ధి చేసినట్లు తెలిపారు. చర్చికి కూతవేటు దూరంలో నిరుపేదల మధ్య వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు జరుగుతుందని తద్వారా పరిసర ప్రాంతాల ప్రజల ఆస్తి విలువ పెరుగుతుందని, లేబర్ కాలనీ ఇకపై ధనవంతులు కాలనీగా మారనుందన్నారు. ఈసందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే నరేందర్ కు ఆశీర్వాదాలు అందజేశారు. కార్యక్రమంలో సిబిసి చర్చ్ పాస్టర్ బాబ్జి, పాస్టర్లు, మత పెద్దలు, సంఘ పెద్దలు, సంఘ కాపరులు, సంఘస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీపై అసత్యపు

ప్రచారాలను తిప్పికొట్టాలి: యూత్ అధ్యక్షులు సిరిసె శ్రీకాంత్



నవతెలంగాణ - గీసుగొండ

బారాస పార్టీపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను బారాస సోషల్ మీడియా వారియర్స్ తమదైన శైలిలో తిప్పికొట్టాలని మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ పిలుపునిచ్చారు,మండలంలోని వంచనగిరి, శాయంపేట, ఊకల్, గంగదేవిపల్లి, గ్రామాలలో ఎమ్మెల్యే చల్లా ఆదేశాల మేరకు దళిత బంధు చైర్మన్ కోట ప్రమోద్ అధ్యక్షతన మండల యూత్ నాయకులు,పార్టీ కార్యకర్తలతోసమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్బంగా యూత్ అధ్యక్షులు సిరిసే శ్రీకాంత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా పై, బీఆర్ఎస్ పార్టీపై అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ప్రజలను ఉద్దేశించి అన్నారు,సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న దుస్ప్రచారాలను ప్రతిఒక్క యువకుడు ప్రశ్నించి వారికి తగిన బుద్ది చెప్పాలని కోరారు, మూడవ ధపా కూడా చల్లా ధర్మారెడ్డి గెలుపులో యూత్ నాయకులు కీలకమైన బాధ్యత వహించాలని ఆదేశించారు,పార్టీ యొక్క పథకాలను ఇంటినికి తిరిగి ఓటర్లకు అర్థమయ్యే వరకు వివరించే బాధ్యత యువ నాయకులపై పైనే వుందని అన్నారు,ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి సర్పంచ్ గోనె మల్లారెడ్డి,లెనిన్, ఆజార్,రాజేందర్,ఇమ్మడి వేణు, రాజుకుమార్,ప్రభాకర్,చంటి,అన్వేష్,అభిషేక్,వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేఆర్ నాగరాజు కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా కె ఆర్ నాగరాజు కు కేంద్ర అధిష్టానం రాష్ట్ర నాయకత్వం టికెట్ ప్రకటించిన సందర్భంగా ఆదివారం పర్వతగిరి మండల కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, బూత్ కన్వీనర్ లు పోకల శంకర్, జనగం వెంకటేశ్వర్లు, చిరుకొండ వెంకన్న, కక్కెర్ల యాకాంబరం, సాయిలు, బోట్ల వీరస్వామి, చిన్న పెల్లి వెంకన్న, ఎల్లయ్య, కొల్లూరి వెంకటస్వామి, రవి, యాకయ్య, శీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటేద్దాం... పెద్దిని గెలిపిద్దాం.



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పరిగణలోకి తీసుకొని, మండల అభివద్ధికై కషిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల ప్రజలు రెండోసారి మద్దతు తెలుపుతూ అధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో గ్రామదేవత బొడ్రాయి వద్ద పెద్ది సుదర్శన్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల వాసులు పూర్తి మద్దతు తెలిపాలని అన్నారు. అనంతరం వారు ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందని తెలిపారు. చెప్పుడు మాటలు నమ్మి మోసపోవద్దని, అభివద్ధిని చూసి ఓటేయాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకష్ణ,ఉప సర్పంచ్ మేడిద కుమార్, సొసైటీ డైరెక్టర్లు వేములపల్లి సునీత,నీలం సాంబయ్య,రైతుబంధు తుంగబందం కన్వీనర్ వెజెల్ల కిషన్ రావు,సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్,గ్రామపార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్,మహిళ అధ్యక్షురాలు కుందనపెల్లి శైలజ,నాయకులు రెడ్డి నాగార్జున రెడ్డి,మల్యాల పోశెట్టి,బోప్పిడి పూర్ణచంద్రరావు,వేములపల్లి పూర్ణ చందర్ రావు,రాగం సత్యం,పరుచూరి నరేంద్ర, నూనెల కుమార్,బండి వీరేష్, గంగాపురం రాజు,వడ్డె రాజశేఖర్,పర్చూరి సురేష్, గంగాపురం అనిల్, పంతిని వెంకన్న,ఓర్సు రవి,భోగి సురేష్, వల్లభనేని కిరణ్,చూడి లింగారెడ్డి,పోలోజు బ్రహ్మచారి, కొత్త వీరన్న,ఈసంపల్లి వెంకన్న, రాగం సోమయ్య,మానపల్లి వెంకన్న,పీసరి వెంకన్న, తోటకూరి కుమారస్వామి, చిన్నపెల్లి వెంకటేశ్వర్లు,మర్రి దావీదు,వెంపల్ల సందీప్ రెడ్డి, తొట్ల సాంబయ్య,బోడ దేవా, చిన్నపెల్లి సుధాకర్,మర్రి ప్రేమయ్య,చిన్నపెల్లి ఎల్లయ్య, కడారి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిష నర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారంఒక ప్రకటనలో తెలి పారు. ఎన్నికల సంఘం సమావేశం, అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆయన కోరారు.

బీఆర్ఎస్ వైపు యువత చూపు: సర్పంచ్ రాజిరెడ్డి



నవతెలంగాణ- శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాల పట్ల యువకులు ఆకర్షితులవుతున్నారని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో యూత్ అధ్యక్షులు పెండేల కిరణ్ అధ్యక్షతన ఆదివారం యువకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా సర్పంచ్ రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోసం యువకులు సమస్యగా కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్, నాయకులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఐలయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చాటబుల్ ట్రస్ట్ వాసవి హెల్పింగ్ హాండ్స్ సంయుక్తంగా వేస్కులర్ బాధితుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరన్ని ఆదివారం నిర్వహించినరూ . పాపాయిపేట చమన్ లోని కీస్ హైస్కూల్లో నిర్వహించిన. ఈ మెగా వైద్య శిబిరంలో దాదాపు 200 మంది పేషెంట్లను పరీక్షించి వారికి 2డి ఎకో నిర్వహించి వైద్య సలహాలు మందులు అందచేసినరూ. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ వెస్కులర్ జబ్బు ఎక్కువగా నిలబడి పని చేసేవారు, ఇంట్లో పని చేస్తూ ఎక్కువ నిలబడి పని చేసే వారికి రావడం జరుగుతుందనీ అన్నారు. అందుకుగాను సరియైన వ్యాయామం చేయాలని అన్నారు.తదనంతరము డాక్టర్ ప్రమోద్ డాక్టర్ భార్గవాలను కుమార్ ను నిర్వహకులు సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ఇంట్రెస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోఆర్డినేటర్ వారణాస మోహన్, శైలజ, తూర్పు గోదావరి అశోక్, గోవిందరాజులు, సూర్యం, వేణు, శైలజ, ట్రస్ట్ సభ్యురాలు భారతి మరియు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నూతన ఫంక్షన్ హోల్ ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం



మండల కేంద్రంలో రెడ్డి నరసింహారెడ్డి-సుజాత దంపతులు నిర్మించిన రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హోల్ ని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా ఆదివారం ప్రారంభించారు. ఆయన వెంట ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత..

ఏడు కిలోల గంజాయి స్వాధీనం..

నవతెలంగాణ-కాజీపేట



అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనపరచుకున్న సంఘటన ఆదివారం కాజీపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కాజీపేట ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్ ల ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ను దష్టిలో ఉంచుకొని తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైజాగ్ నుండి మహబూబ్నగర్ వెళ్తున్నటువంటి మహబూబ్నగర్ ఎక్స్ప్రెస్లో గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు మహబూబాబాద్ నుండి కాజీపేట వరకు రైల్వేలలో తనిఖీలు నిర్వహిస్తుండగా 7 కిలోల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. గంజాయి తరలింపునకు పాల్పడినటువంటి వ్యక్తుల ఆధారాలు లభించలేదని, పూర్తి వివరాల కొరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలో భాగంగా మద్యం నిలువలు చేయరాదని, పెద్ద ఎత్తున ఎవరి వద్ద మద్యం బాటిళ్లు ఉండవద్దన్నారు. ఇతర రాష్ట్రాల నుండి సుంకం చెల్లించన ఎన్డిపిఎల్ మద్యాన్ని రవాణా చేయడం, గంజాయిని తరలించడం చేసినట్లయితే చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ దాడులలో కాజీపేట ఎక్సైజ్ ఎస్సై తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, రవీందర్, లాలయ్య ,వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య..

నవతెలంగాణ-కాజీపేట

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. సీఐ సార్ల రాజు తెలిపిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లా హఫీజ్ పేట, మార్తాండ నగర్ కు చెందిన పిల్లి వెంకయ్యకు ఒక కొడుకు కూతురు సంతానం కలరని, కుమారుడు పిల్లి సాయి ప్రకాష్ 26 బీటెక్ పూర్తి చేసి ప్రైవేటు ఉద్యోగం చేసి గత కొద్ది రోజుల క్రితం మానేశాడు, సాయి ప్రకాష్ సినిమాలలో నటించాలనే ఇష్టంతో పలు సినిమాలలో చిన్న చిన్న పాత్రలో నటించడం జరిగింది, గత 20 రోజుల క్రితం భద్రాచలం వెళుతున్నాను ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పి అక్కడికి వెళ్లకుండా హన్మకొండకు వచ్చి ఒక హాస్టల్లో నివాసం ఉంటున్నాడు, మతుడు సాయి ప్రకాష్ సినిమాలలో నటించడం కొరకు అవకాశాలు రాకపోవడంతో జీవితంలో మంచిగా స్థిరపడలేదని జీవితంపై విరక్తి చెంది అక్టోబర్ 26వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వడ్డేపల్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. మతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతంచేయండి

నవతెలంగాణ-హనుమకొండ

నవంబర్ 18 న హైదరాబాద్ లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహా సభ కు పార్టీలకు అతీతంగా లక్షలాదిగ మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ కొరారు.ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దినేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో మాదిగలు పార్టీల చుట్టూ తిరిగితే మిగిలేది శూన్యమే అని అన్నారు. ఓట్ల కోసం, పదవుల కోసమే పార్టీలు మాదిగలను ఉపయోగించుకుంటున్నారే తప్ప మాదిగల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. నిజంగా రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఇన్నేళ్ళు ఎస్సీల వర్గీకరణ కోసం ఎందుకు పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పట్ల రాజకీయ పార్టీల వైఖరి నోటితో మాట్లాడి నొసలుతో వెక్కిరించినట్లు ఉందని అన్నారు. అందుకే రాజకీయ పార్టీల చుట్టు తిరగకుండా జాతి భవిష్యత్తు కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కీలక సమయంలో నవంబర్ 18 లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామని, ఇళ్లకు తాళాలు వేసి మాదిగలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్ మాదిగ జిల్లా కన్వీనర్,కుమ్మరి రాజయ్య మాదిగ జాతీయ నాయకులు ,మంద చిన్న రాజు మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ , అంకిల్ల రాజు మాదిగ ,రాజరపు భిక్షపతి మాదిగ బొక్కల నారాయణ మాదిగ,చేతళ్ళ శివ మాదిగ,అక్కెనకుంట వెంకట స్వామి మాదిగ, చిలువేరు ఆశీర్వాదం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేట, ప్రగతిసింగారం గ్రామాలకు చెందిన బత్తుల సమ్మయ్య, బోయిని సౌడలయ్య అనారోగ్యాలతో బాధపడుతూ మరణించారు. ఆదివారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి వారి భౌతిక కాయలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచులు బోల్లెడ్ల రజిత రఘుపతి రెడ్డి, పోతు సుమలత రమణారెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజిని సత్యం, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఏసిఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సుమన్, నాయకులు నాగరాజు, వేణు, ఇంద్రయ్య, సురేంద్ర చారి, రాజయ్య, మాధవరెడ్డి, వెంకటేష్, సురేందర్, ఆనందం, సంపత్, పోషాలు పాల్గొన్నారు.

మూడోసారి.. కేసీఆరే.. ముఖ్యమంత్రి: ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం సీరోల్ మండలం అందనాలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామచంద్రనాయక్, ఆంగోత్ అమర్ సింగ్, రాందాస్, శ్రీను, రాజేష్, నర్సింహులపేట మండలంకు చెందిన రూపుల తండాకు చెందిన 30 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరినా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వచ్చే నెల చివరి వరకు బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి భారీ మెజార్టీ గెలిచే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నరసింహులపేట మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, గుగులోతు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ దేవేందర్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ భారీ స్వాగతం

నవతెలంగాణ- గూడూరు

గూడూరు మండల కేంద్రానికి మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మురళి నాయక్ ప్రకటించిన తర్వాత వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని భారీ స్వాగతం పలికారు కోడూరు మండల కేంద్రం పాకాల వాగు సమీపంలో వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ శ్రేణులు వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి గంటల తరబడి వేచి ఉండి ఘన స్వాగతం పలికారు పాకాల వాగు సమీపానికి రాగానే కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా మురళి నాయక్ ను కలిసేందుకు ప్రయత్నాలు చేశారు తదుపరి ర్యాలీగా బయలుదేరి గూడూరు ప్రధాన కూడలి వద్దకు వచ్చి కొమురం భీమ్, అంబేద్కర్, జమ్ముల కష్ణారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు తదుపరి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నన్ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించినందుకు కతజ్ఞతలు తెలిపారు పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే గెలుపుకు కషి చేయాలని అన్నారు రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తదుపరి మహబూబాబాద్ కు వెళ్లిపోయారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, గూడూరు మండల నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

గామ గ్రామాన సంస్మరణ సభలు నిర్వహించాలి

నవతెలంగాణ-బయ్యారం

గ్రామ గ్రామాన సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని నేటి గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమంలో చార్ ముజేందర్, చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనరసయ్య నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, దామినేని వెంకటేశ్వరరావు, కంచర బుచ్చి మల్లు, పంచాది నిర్మల అంకమ్మ, రంగవల్లి, శాంతక్క, కాచనపల్లి అమరవీరులు ఎల్లన్న, దొరన్న, ముసిమీ అమర వీరులు తాటి ముత్తన్న, మురళి, పగడాల వెంకన్న ఇంకా అనేక మంది విప్లవ వీర యోధులు, వీరవనితలు ఈ దోపిడి సమాజం అంతం కోసం భూమి, భూక్తి, ఈ దేశ విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వ తారీకు వరకు గ్రామ గ్రామాన సంస్మరణ సభలు జరపాలని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, ఆదివాసీలను ప్రజలను నిర్వాసితులను చేసి భూములను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలకు వ్యతిరేకంగా అమరవీరుల పోరాట స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించినప్పుడు మాత్రమే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించిన వారం అవుతామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమం ఆదివారం మండలంలోని నామలపడు గ్రామపంచాయతీ రాయకుంటా, కస్తూరినగర్ గ్రామపంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ్ముడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోరం సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, మండల సర్పచుల ఫోరం అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, పూసం రమేష్, కారం భాస్కర్, ఎంపీటీసీ సనప సోమేష్, ఉప సర్పంచ్ మోహన్, మహేందర్, సురేష్, రవి, బౌసింగ్, తారభాయ్, సాగర్, జంపన్న, బాలకష్ణ, యవకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని తౌరియా తండా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్.మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్, డీసీసీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అధ్వర్యంలో తౌర్య తండ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వాంకుడోత్ మంగమ్మ, వార్డు సభ్యురాలు భూక్య జీజా, వాంకుడోత్ సునీత-రాజు, వాంకుడోత్ నవ్య-సురేష్, మాజీ వార్డు సభ్యులు మాలోత్ హర్య, వాంకుడోత్ వాగ్య, యూత్ అధ్యక్షుడు భూక్య శ్రీధర్, కో ఆప్షన్ మెంబర్ మాలోత్ మంజ్య, వివిధ పార్టీల ముఖ్య నాయకులు వాంకుడోత్ వెంకన్న, రాములు, రాకేష్, భీమా, నర్సింహా, ముడావత్ సీతారాం, నెహ్రూ, బొందిగ, అశోక్, గణేష్, యూత్ సభ్యులు చేరడం జరిగింది.

బెల్టు షాపు లపై పోలీసులు దాడులు.. కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

బెల్టు షాపు లపై పోలీసులు దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిందితుడు పై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ లింగ్యాతండాలో ఓ కిరణా షాపులో తనిఖీలు నిర్వహించిన పోలీసులు అక్రమంగా అమ్మకానికి నిల్వ ఉంచిన 15 బీరు బాటిళ్లు, మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకుని దుకాణ దారుడు బోడ లక్ష్మణ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్తను కలిసిన రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల వెంకటేశ్వర్లు, ఉప్పల సత్యనారాయణ లను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, లతో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో తన విజయం కోసం కషి చేయాలని కోరినట్లు సమాచారం. ఎమ్మెల్యే వెంట మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బి ఆర్ ఎస్ నాయకులు రామడుగు అచ్యుతరావు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పీఏసీఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు ఆదివారం గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు బోల్లపల్లి గ్రామ సర్పంచ్ లావుడియా సునీత సురేష్, 10 మంది గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామ పార్టీ అధ్యక్షులు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు కేవలం ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై వ్యతిరేకతతోనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు గూడూరు మండల లోని ప్రజలంతా నన్ను ఏకగ్రీయంగా పిఎసిఎస్ చైర్మన్గా ఎన్నుకున్నారని అందరికీ కతజ్ఞతలు తెలిపారు బోల్లపల్లి గ్రామంలో ప్రజల నిర్ణయమే నా నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు ఈ రాజీనామా కార్యక్రమంలో బోల్లపల్లి గ్రామ సర్పంచ్ లావుడియా సునీత సురేష్, ఉప సర్పంచ్ చల్ల వెంకట్రెడ్డి, రాజన్న పల్లి గ్రామ బోల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని కలకత్తా తండా కేశవ తండా కు చెందిన టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నునావత్ రమేష్ ఆధ్వర్యంలో చేరారు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ నివాసితులు వాంకుడోత్ సోమన్న, ధారావత్ గోల్య, వాంకుడోతు శ్రీను, వాంకుడోతు శంకర్, ధారావత్ దుద్య, వాంకుడోత్ సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమనికి మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, సమ్మెట శ్రీనివాస్, ఎలమందల శ్రీను, మాజీ టౌన్ అధ్యక్షులు రసూల్, గూడూరు టౌన్ అధ్యక్షులు యాకయ్య, వాంకుడోత్ కొమ్మాలు, రాసమల్ల రాములు, కేశ్య తండ నాయకులు కిషన్, శ్రీను, నూనావత్ శ్రీకాంత్, సూర గంగయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ప్రజా ఆశీర్వాదం కోసం ర్యాలీ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసంద్రం విలేజ్ నుండి ప్రజా ఆశీర్వాద సభ ఉప్పరపల్లి గ్రామం వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ ప్రజల యొక్క ఆశీర్వాదం తీసుకోవడం కోసం ఈ యొక్క ర్యాలీని ప్రారంభించాలని కార్యకర్తల కోరిక మేరకే కాంగ్రెస్ అధిష్టానం మహబూబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ ఇచ్చిందని మీ అందరి ఆధార అభిమానాలు ఎలక్షన్లు అయ్యేంతవరకు ఉండాలని మీ అందరి ఆశీస్సులు ఉంటే తప్పకుండా తెలంగాణ శాసన సభలో అడుగుపెట్టి ప్రాంత సమస్యల కోసం పోరాటం చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేసముద్రం విలేజ్ గ్రామ శాఖ నాయకులు ఘనంగా సన్మానించారు ,ఉప్పలపల్లి గ్రామ శాఖ వారు స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేపిచ్చి ర్యాలీ ఘనంగా నిర్వహించారు.మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ భీఫాం తీసుకుని మొదటి సారి వస్తున్న సందర్భంగా విలేజ్ కేసముద్రం నుండి సుమారు 600 మంది స్వచ్ఛందంగా తరలివెల్లి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ,పిసిసి సభ్యులు దసరా నాయక్ ,కే చంద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాజీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , కే సముద్రం విలేజ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి వెంకటరెడ్డి నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఉప్పరపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు నాయకులు అరిగే విజేందర్ మద్ది శ్రీనివాస్ రెడ్డివివిధ గ్రామాల సర్పంచులు అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతం చేయండి

నవతెలంగాణ-నెల్లికుదురు

బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలను అంతం చేయండి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మద్ది రాజేష్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ అన్నారు మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడారు బి ఆర్ ఎస్ పార్టీ ని అంతం చేసేందుకు ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసే అవినీతి పాలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ పాలనలో ఎవరికి కూడా న్యాయం జరగలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల బ్రతుకుల్లో మార్పు వచ్చి పేదలు అభివద్ధి చెందుతారని అన్నారు ఈ పాలనలో పేదోడు పేదోడుగనే ఉండి ధనవంతుడు ధనవంతుడిగా మారిపోయారు తప్ప పేదలను బాగు చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదని అన్నారు ఈరోజు డాక్టర్ మురళి నాయక్ మహబూబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ రావడం సంతోషంగా ఉందని అన్నారు మన ఎమ్మెల్యే అభ్యర్థిని 15వేల మెజార్టీతో ఈ మండలం నుంచి ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు కార్యకర్తలు ఎవరికి భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీను నాయకులు పులి వెంకన్న వీరారెడ్డి నరసయ్య బత్తిని మల్లయ్య సలుగు వీరేష్ శ్రీకాంత్ తోపాటు కొంతమంది పాల్గొన్నారు.

అమరవీరుల సంస్కరణ సభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నరసింహుల పేట

భారత విప్లవోద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన దేశ భక్తులైన విప్లవకారులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుంచి 9 వరకు వాడవాడల సంస్కరణ సభలు విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్)ప్రజాపంద ,నెల్లికుదురు, నరసింహులపేట ,చిన్న గూడూరు, సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ ఇరుగు అనిల్ పిలుపునిచ్చారు నెల్లికుదురు, నరసింహుల పేట మండలంలోని ఆలేరు గ్రామంలో రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని నేడు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కతిక సమాఖ్య జిల్లా కార్యదర్శి ఈర్ల వెంకన్న నితిన్ మధు పరుష రాము తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు జాటోతు హుస్సేన్ నాయక్ ప్రచారం

నవతెలంగాణ-గూడూరు

పల్లే పల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర 51వ రోజు గూడూరు మండలంలోని పోనుగొడు గ్రామంలో పర్యటించి ప్రచారం చేపట్టారు కసం కల్పించండి అభివద్ధి చేస్తానని ఓట్లను అభ్యర్థించారు ఈసారి తప్పక మన ప్రాంత వాసిని కనుక ఓటు వేయాలని ఓటు వేసి దీవించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి ,పొనుగొడు శక్తి కేంద్ర ఇన్చార్జి మౌల,బూత్ అధ్యక్షుడు నవీన్,రవి,చందూలాల్, మండల అధ్యక్షుడు మోతిలాల్,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు,సీనియర్ నాయకులు మెరుగు మల్లయ్య గౌడ్,ముత్యం సురేష్,లాలు,మండల కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్,వేణు,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఇనుగుర్తి

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ఇనుగుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దుర్గేష్ మాట్లాడుతూ 70 ఏళ్లలో లేనిది ఈ 8 ఏళ్ల కాలంలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ముదిరాజులు అభివద్ధి కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని రానున్న కాలంలో మరింత అభివద్ధి చెందాలంటే టిఆర్ఎస్ పార్టీ వెంటే ఉండాలని పిలుపునిచ్చారు. సొసైటీ అధ్యక్షుడు మాలి ముత్తయ్య మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముదిరాజులను ఒక ఓటర్గానే చూశారు తప్ప ఎదుగుదలకు ఓర్వలేకపోయారు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముదిరాజ్ అంతా ఆర్థికంగా అభివద్ధి అయ్యారు అని అన్నారు. వారితోపాటు పాల్గొన్న ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, ఇనుగుర్తి ఉపసర్పంచ్ గుండ్లపల్లి దేవేందర్, సొసైటీ అధ్యక్షులు మాలి ముత్తయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన విషాద సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కోట్యా నాయక్ తండాకు చెందిన మూడ్ దేవేందర్ (28) అనే యువకుడు ఈ నెల 13వ తేదీన ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్తుండగా మంచు కొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు